

తెలంగాణ టుడే

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 256 శనివారం 17 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

ఒప్పందం మొదటి దశ పూర్తయిందని, వీగల్ డ్రాఫ్ట్ సిద్ధమవుతోందని వెల్లడి

వీలైనంత త్వరగా ఒప్పందాన్ని ముగిస్తామన్న కేంద్రమంత్రి నిర్మల

ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం

బ్యాంకాక్‌లో జరిగిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ సమావేశాల్లో వ్యాఖ్యలు 2



జెలెన్‌స్కీ సరైన వ్యక్తి కాదు: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పై ట్రంప్ తీవ్ర విమర్శలు

పుతిన్‌తో కంటే జెలెన్‌స్కీతో వ్యవహరించడమే కష్టమన్న ట్రంప్

ఉక్రెయిన్ ప్రజలు మరో వ్యక్తిని ఎన్నుకుంటే మంచిదని సూచన


2

కల్వకుంట్ల కుటుంబాన్ని

గతంలో తిట్టి.. ఇప్పుడు పొగడ్తలా

జీవన్ రెడ్డి పై అడ్లూరి లక్ష్మణ్ ఫైర్


2

బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి వ్యాఖ్యల పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆగ్రహం

పార్టీ మారగానే కల్వకుంట్ల కుటుంబం మంచిదైపోయిందా అని ప్రశ్న

ఎండిన ఒక్క పొలమైనా చూపించాలని జీవన్ రెడ్డికి సవాల్

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ..

సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ



సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు

ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి

అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ 2

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. - మిగతా2లో



రేవంత్ సన్నిహితులకు

మెడికవర్‌లో వాటాలు:

మన్నె క్రిశాంక్ 2

మెడికవర్ వ్యవహారంలో సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ నేత క్రిశాంక్ సవాల్

సీఎం కుటుంబ సన్నిహితులకు వాటాలున్నాయంటూ ముగ్గురి పేర్ల వెల్లడి

రూ.13,200 కోట్ల డీల్‌పై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్

రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


2

కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ

పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ

2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య

తెలంగాణలో నీటి ఎద్దడికి కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపణ

తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కనిపిస్తున్నది కాలం తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ సర్కారు తెచ్చిన 'చేతకాని కరవు' అని విమర్శించారు. పంపులు ఆన్ చేయకుండా, రిజర్వాయర్లను నింపకుండా నీటిని వృథాగా - మిగతా2లో

నన్ను కిరాయి మనుషులతో

కేటీఆర్ తిట్టిస్తున్నారు.. కవిత ధ్వజం



మాజీ మంత్రి కేటీఆర్ సింగరేణి సభలో కార్మికుల సమస్యల కంటే రాజకీయాలే ఎక్కువగా మాట్లాడారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఆయనకు సింగరేణి సమస్యలు తెలియదని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో కవిత మాట్లాడారు. - మిగతా2లో

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ.. సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండంటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన “తాటాకు చప్పుళ్లు”గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. “పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది” అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు. “ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు” అని కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

రేవంత్ సన్నిహితులకు మెడికవర్‌లో వాటాలు: మన్నె క్రిశాంక్

మెడికవర్ ఆసుపత్రి వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కుటుంబానికి అత్యంత సన్నిహితులైన వ్యక్తులకు మెడికవర్ ఆసుపత్రితో పాటు ఇతర అనుబంధ సంస్థల్లో వాటాలు ఉన్నాయని ఆరోపిస్తూ, అందుకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయంటూ సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేశారు. మెడికవర్‌లో తన కుటుంబానికి వాటాలున్నాయని నిరూపించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిన నేపథ్యంలో క్రిశాంక్ ఈ వీడియోతో స్పందించారు. సీఎంకు సన్నిహితులంటూ ఆయన ముగ్గురి పేర్లను వెల్లడించారు. డుంపా శిరీష రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, అన్నం శరత్ రెడ్డిలకు మెడికవర్ ఆసుపత్రి, మ్యాక్స్‌బిన్ ఫార్మా, మైండ్‌వాల్ట్ సంస్థల్లో ఉన్న షేర్ల వివరాలను సంఖ్యలతో సహా వెల్లడించారు. ఈ సంబంధాలు స్పష్టంగా కనిపిస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. మెడికవర్ ఆసుపత్రిని రూ.13,200 కోట్లకు విక్రయించారని, ఈ లావాదేవీ ద్వారా నల్లధనాన్ని తెల్లధనంగా మార్చారని క్రిశాంక్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై తక్షణమే సీబీఐతో విచారణ జరిపించాలని, లేదంటే ఆ డబ్బును రాష్ట్రంలోని రైతులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఇదే అంశంపై ఆరోపణలు చేసినందుకు మన్నె క్రిశాంక్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజా వీడియోతో ఈ వివాదం మరోసారి రాజకీయంగా వేడెక్కింది.

తెలంగాణలో నీటి ఎద్దడికి కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపణ

తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కనిపిస్తున్నది కాలం తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ సర్కారు తెచ్చిన 'చేతకాని కరవు' అని విమర్శించారు. పంపులు ఆన్ చేయకుండా, రిజర్వాయర్లను నింపకుండా నీటిని వృథాగా దిగువకు వదిలేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

1,000 టీఎంసీల నీరు వృథా చేశారంటూ..

ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎంసీల కృష్ణా జలాలను సముద్రంలోకి, దిగువ ప్రాంతాలకు వదిలేశారని కేటీఆర్ పేర్కొన్నారు. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా నిర్వహించి వినియోగించుకుని ఉంటే గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండేవని అన్నారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు వీలున్న పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసి నిల్వ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు లేవు

ఎల్‌నినో ప్రభావం ఉండవచ్చని మార్చి నుంచే వాతావరణ నిపుణులు హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించలేదని కేటీఆర్ ఆరోపించారు. నీటి లభ్యతపై ముందుగానే అంచనాలు వేసి,సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిందని అన్నారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించుకెళ్లిందని కేటీఆర్ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సొరంగం ద్వారా కృష్ణా జలాలను వినియోగించుకుందని, కుప్పం ప్రాంతానికి కూడా నీటిని అందించిందని అన్నారు. తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను కాపాడు కోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో నీటి ఎద్దడి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టుల నిర్వహణ, నీటి నిల్వలు, సాగు, తాగునీటి అవసరాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలని కేటీఆర్ వ్యాఖ్యల సారాంశం. అయితే, నీటి విడుదలకు సంబంధించిన గణాంకాలు, ప్రభుత్వ నిర్లక్ష్యంపై చేసిన ఆరోపణలు కేటీఆర్ వెల్లడించినవే.

నన్ను కిరాయి మనుషులతో కేటీఆర్ తిట్టిస్తున్నారు.. కవిత ధ్వజం

ఆయనకు సింగరేణి సమస్యలు తెలియదని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో కవిత మాట్లాడారు. పోరాటం చేయాల్సిన బీఆర్ఎస్ సభలు పెట్టి షో ఆఫ్ చేస్తోందని సెటైర్లు గుప్పించారు. అది కార్మిక గర్జన కాదని.. కేటీఆర్ గర్జన అని వ్యంగ్యంగా మాట్లాడారు. సింగరేణి ఎన్నికల్లో హెచ్.ఎం.ఎస్, టీఆర్ఎస్ కలిసి విజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. విదేశీ బొగ్గుపై కేటీఆర్‌కు అవగాహన లేదని విమర్శించారు.

ప్రతిమ శ్రీనివాస్ బీఆర్ఎస్‌కు ఆర్థికంగా సహాయం చేశారు..

తోడబుట్టిన తనను కిరాయి మనుషులతో కేటీఆర్ తిట్టిస్తున్నారని కవిత ధ్వజమెత్తారు. ప్రతిమ శ్రీనివాస్‌ను ఇరికించేందుకు కేటీఆర్ సీఎంకు లేఖ రాయలేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతిమ శ్రీనివాస్ బీఆర్ఎస్‌కు ఆర్థికంగా సహాయం చేశారని ప్రస్తావించారు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి విచారణ చేయిస్తానని అన్నారన్నారు. తనకు ఫామ్‌హౌస్ వివరాలు పెద్దగా తెలియదని చెప్పుకొచ్చారు. కాంట్రాక్టు లెక్చరర్ల పాపం కేసీఆర్ హయాంలోదేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇసుక, మట్టి దోపిడీ, ఇందిరమ్మ ఇళ్ల కోసం లంచం అనేది ట్రేడ్ మార్క్‌గా మారిందని ఆరోపణలు చేశారు. కరెంటు విషయంలో కేంద్ర మంత్రులను తాము కలుస్తామని పేర్కొన్నారు.

ఆదివాసీ ఆడబిడ్డలు చనిపోతే సీఎం పట్టించుకోలేదు..

డమ్మీ ఉద్యమాలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతమని.. ఆదివాసీ ఆడబిడ్డలు చనిపోతే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని కవిత ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ పక్కన కూర్చుని రాజ్యాంగ విలువల గురించి ముఖ్యమంత్రి మాట్లాడారని అన్నారు. సీఎం ఎల్‌నినోపై తన అసహాయతను వ్యక్తం చేశారన్నారు. ఎల్‌నినోపై పక్క రాష్ట్రాలు ముందుగానే కరువు మండలాలు ప్రకటించాయని ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వానికి నివేదికలు పంపాయని తెలిపారు. రైతులు త్యాగం చేయాలని సీఎం అంటున్నారని.. పీఏసీఎస్‌లో దొడ్డిదారిన కాంగ్రెస్ నేతలను పెట్టాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఆయన తమ రాజకీయ పదవులను త్యాగం చేస్తారా...? అని ప్రశ్నించారు. సీఎం రాష్ట్ర సంపదను తమ కుటుంబ సభ్యులకు దోచిపెడుతున్నారని కవిత ఆగ్రహించారు.

రైతు కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి..

ఉపాధి హామీ పని అందరికీ దొరుకుతుందా...? అని కవిత నిలదీశారు. రేవంత్ రైతులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రైతు కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు రూ. 12,000 ప్రభుత్వం ఇవ్వాలని పట్టుబట్టారు. మిషన్ భగీరథ మెయింటెనెన్స్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఎందుకు చేయట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మేడిగడ్డను కూలగొట్టి మళ్లీ కడతారా...? లేదా...? ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని అన్నారు. కేసీఆర్ పాలనపై రేవంత్ మాట్లాడుతూ టైమ్‌పాస్ చేస్తారా...?.. సీఎం విమర్శలు బంద్ చేసి కట్టడం ప్రారంభించాలని హితవు పలికారు. హైదరాబాద్ నగరంలో 8 వేల చెరువులు మాయం అయ్యాయని కాగ్ రిపోర్ట్ ఇచ్చిందని ప్రస్తావించారు. కృష్ణానది జలాల కోసం ఒక్క సంవత్సరం మాత్రమే కేసీఆర్ హయాంలో సంతకం పెట్టారని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారుని కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కల్వకుంట్ల కుటుంబాన్ని గతంలో తిట్టి.. ఇప్పుడు పొగడ్తలా

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారినంత మాత్రాన... ఒకప్పుడు ఆయన తీవ్రంగా విమర్శించిన కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు మంచిదైపోయిందా? అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఈరోజు జగిత్యాల అర్బన్ కాలనీలో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్-స్టేషన్ నిర్మాణానికి శంకు స్థాపన చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి... కేసీఆర్, కేటీఆర్‌తో పాటు కల్వకుంట్ల కుటుంబం పై తీవ్ర విమర్శలు చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించిన జీవన్ రెడ్డి... ఇప్పుడు పార్టీ మారగానే వారంతా సత్యవంతులుగా కనిపిస్తున్నారా? అని నిల దీశారు. విద్యుత్ సమస్యలపై సాధారణ ఆరోపణలు చేయడం కాదని, నీళ్లు లేక ఎండిపోయిన ఒక్క పొలాన్నయినా చూపించాలని జీవన్ రెడ్డికి సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, జీవన్ రెడ్డిని కేబినెట్‌లోకి తీసుకుంటామని స్వయంగా ముఖ్యమంత్రే ప్రతిపాదించిన విషయాన్ని గుర్తు చేసు కోవాలని చెప్పారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాల ను కొనసాగిస్తున్నామని, ఎల్ నినో ప్రభావంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు విద్యుత్ సరఫరాను రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఒప్పందం మొదటి దశ పూర్తయిందని, లీగల్ డ్రాఫ్ట్ సిద్ధమవుతోందని వెల్లడి

భారత్-అమెరికా మధ్య ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే కార్యరూపం దాల్చనుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమెరికాతో జరుగుతున్న చర్చలు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. బ్యాంకాక్‌లో నిర్వహిస్తున్న ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి దశ ఇప్పటికే ఖరారైందని, ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్ట్) సిద్ధం చేస్తున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తనకు వివరించారని నిర్మల తెలిపారు. త్వరలోనే ఈ ఒప్పందం పై సంతకాలు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వాణిజ్యంతో పాటు, ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు పై కూడా మంత్రి ప్రసంగించారు. అంతర్జాతీయంగా అనేక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తదుపరి కాలంలో, గత నాలుగైదేళ్లుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ నిలిచిందని ఆమె గుర్తుచేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న సమ్మిళిత వృద్ధి విధానాలు, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు, కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ వంటి చర్యల వల్లే ఇది సాధ్యమైందని ఆమె వివరించారు. ప్రజాధనం వినియోగం పట్ల ప్రభుత్వానికి పూర్తి జవాబు దారీతనం ఉందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

జెలెన్‌స్కీ సరైన వ్యక్తి కాదు: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జెలెన్‌స్కీ అమెరికాతో వ్యవహరించడానికి సరైన వ్యక్తి కాదని, రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అతనితో చర్చలు జరపడమే కష్టంగా ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ ప్రజలు మరో నాయకుడిని ఎన్నుకుంటే మంచిదని కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ మళ్లీ దాడులు ప్రారంభించడంపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులను అవమానకరంగా ఆయన అభివర్ణించారు. శాంతి కావాలని పైకి చెబుతూనే, జెలెన్‌స్కీ యుద్ధాన్ని కొనసాగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రపంచానికి ఇంధనం అవసరమైన తరుణంలో రిఫైనరీలపై దాడులు చేయడం సరికాదన్నారు. కొన్ని రోజుల క్రితం ట్రంప్ ఏకపక్షంగా ప్రకటించిన 'ఇంధన కాల్పుల విరమణ' ఒప్పందాన్ని రష్యా గౌరవించలేదని ఉక్రెయిన్ ఆరోపించింది. విరామ సమయంలోనూ రష్యా తమ ఇంధన వ్యవస్థలపై దాడులు కొనసాగించిందని, అందుకే తాము తిరిగి దాడులు ప్రారంభించాల్సి వచ్చిందని అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. దాడులపై ఉన్న ఆంక్షలు ఎత్తివేస్తున్నట్లు ఆయన తేల్చి చెప్పారు. ఈ పరిణామాల నడుమ, ఉక్రెయిన్ డ్రోన్లు రష్యాలోని రియాజాన్ ప్రాంతంలో ఉన్న ఆయిల్ రిఫైనరీపై దాడి చేయగా, భారీగా మంటలు చెలరేగాయి. మరోవైపు, మధ్య ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన డ్రోన్ దాడుల్లో ముగ్గురు పౌరులు మరణించగా, మరో ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ తారస్థాయికి చేరాయి.

సంపాదకీయం

డిండి లిఫ్ట్ పెద్ద మోసం!



నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు--రంగారెడ్డి కన్నా కాళేశ్వరం ప్రాజెక్టుకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిందని హరగోపాల్ అనడం సరికాదం టున్నారు శ్రీధర్‌రావు దేశ్‌పాండే. కానీ నిజం స్పష్టంగానే కనిపిస్తున్నది కదా. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతలను నీటి లభ్యత సాకుతో మరొకరి పోటీ లేని జూరాల నుంచి తప్పించి అంతర్రాష్ట్ర వివాదాలున్న శ్రీశైలంలోకి మార్చా రు. అలా మార్చేదాక తెలంగాణ ఉద్యమకాలమంతా రిటైర్డ్ ఇంజినీర్ల ప్లానింగ్ శక్తిని, పాలమూరు అధ్యయన వేదిక సంవాదశక్తిని చాలా పొగిడారు. అధికారం చేతికి రాగానే తొలి వరద నీరు తీసుకుని, ఆంధ్ర జలదోపిడీని ఆపి తీరుతామన్నవి గొప్పలుగా తేలిపోయి... మళ్లీ నీటి లభ్యత నాటకం ప్రారంభించారు. ఈ నాటకానికి ముగింపు ఏమిటంటే 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు. నీరు తరలించుకుపో'మ్మని వై?యస్ జగన్‌కు చెప్పి రాయలసీమ లిఫ్టుకు తెర తీయడం. కోర్టు కేసుల నెపంతో పాలమూరు--రంగారెడ్డిని పక్కన పడేయటం.పాలమూరు--రంగారెడ్డికి నిధుల కొరత వస్తే కాళేశ్వరం కార్పొరేషన్ నిధులు వెచ్చించారని శ్రీధర్‌రావు అన్నారు. కానీ పాలమూరు--రంగారెడ్డికి కార్పొరేషన్ పెట్టి నిధులు ఎందుకు సమీకరించలేదు? నికరజలాల విషయంలో మైనర్ ఇరిగేషన్ పేరున 45 టీఎంసీలు చూపి, వివాదం తేలకముందే గోదావరి జలాలను కూడా ఎందుకు చూపినట్టు? ఈ వివాదాలన్నీ స్థలం మార్చినందువల్ల వచ్చినవి. కాళేశ్వరం లాగా పనులు చురుకెత్తించి భీమా--కృష్ణా నదుల సంగమ స్థలం దగ్గర నుంచి వరద నీరు ఎత్తి తరలించే వ్యవస్థలు నిర్మించి ఉంటే మూడు లిఫ్టులలో ప్రాజెక్టు పూర్తయి ఉండేది, మూడేళ్ల కాలం కూడా పట్టేది కాదు.ప్రాణహిత--చేవెళ్ల పథకం ఆదిన తుమ్మిడిహెట్టి కత్తిరించి, చివరన చేవెళ్ల కత్తిరించి అటు ఆదిలాబాద్‌ను, ఇటు రంగారెడ్డి జిల్లాను దెబ్బ కొట్టింది. పాలమూరు--రంగారెడ్డి పథకాన్ని 70 మీటర్ల దిగువకు 100 కిలోమీటర్ల దూరానికి మార్చి, చివరన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించకుండా రంగారెడ్డి జిల్లాకే అన్యాయం చేసింది. రంగారెడ్డి జిల్లా భూములు రియల్ ఎస్టేట్ దందాకు అందిరావాలని దురుద్దేశపూరితంగా రైతుల పొట్ట కొట్టింది. సోర్స్ పాయింట్ మార్చటాన్ని లాజిక్‌లతో చెప్పగలరు కానీ గమ్యం మార్చటాన్ని ఏ లాజిక్‌తో కప్పిపెడతారు. ఈ నిజాలన్నీ శ్రీధర్‌కు తెలుసు. ఆయన పార్టీ వ్రతంలో ఉండటమే ఆయనకు సమస్య. వెనుకబడిన పాలమూరు నీళ్లను అభివృద్ధి చెందిన నల్లగొండకు తరలించడం ఏమిటి అన్న హరగోపాల్ ప్రశ్నకు కూడా శ్రీధర్ వివరణ ఇచ్చారు. 'శ్రీశైలం నుంచి నీటిని ఎత్తిపోసి నల్లగొండలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలలో 3.41 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రతిపాదించినదే డిండి ప్రాజెక్టు' అంటూ ఆ ప్రాజెక్టును సమర్థించారు. కేసీఆర్ ప్రభుత్వం పాలమూరు--రంగారెడ్డి లిఫ్ట పథకాన్ని రీడిజైన్ చేసి, శ్రీశైలంలోకి మార్చకపోతే డిండి లిఫ్ట్ వివాదం ఉండేది కాదు. పాలమూరు--రంగారెడ్డిలో కూడా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కాలువల ద్వారా మర్రిగూడ, చింతపల్లి మండలాలకు నీరు అందేది. తెలంగాణ ఉద్యమకాలమంతా ఆంధ్ర చేసిన అన్యాయంపై చర్చించిన తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్లు ఆ తర్వాత తెలంగాణ పునర్నిర్మాణం ముచ్చట, అందుకు కీలకమైన మహబూబ్‌నగర్ ముచ్చట వదిలేశారు. పాలమూరు--రంగారెడ్డికి డిండి లిఫ్ట్ పేరిట ఒక జల చౌర్య పథకాన్ని తగిలించడాన్ని మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ ఫోరం తీవ్రంగా వ్యతిరేకించి లేఖ రాసింది. ఈ అన్యాయాన్ని అడ్డుకోవడానికే మహబూబ్‌నగర్ రిటైర్డ్ ఇంజినీర్స్ ఫోరం ఏర్పడి, ప్రాతినిధ్యాలు చేసింది. అప్పటి అధికారపక్షంలో క్యాబినెట్ మంత్రి జూపల్లి కృష్ణారావు లెటర్ హెడ్‌పై 12 మంది సంతకాలతో లేఖ రాశారు. అన్ని నియోజకవర్గాలలో రైతాంగంతో ధర్నాలు జరిగాయి. ఎన్.జైపాల్‌రెడ్డి, డి.కె.అరుణ, జిల్లెల చిన్నారెడ్డి, దామోదర్‌రెడ్డి, మల్లు రవి, వంశీకృష్ణ, సంపత్ వంటి వారు ఈ ధర్నాలలో పాల్గొని డిండి లిఫ్టును తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా కేసీఆర్ ఆ పనులు చేయించారు. కానీ సోర్స్ పాయింట్ నిర్ణయించలేదు. ఇప్పటికీ అది నిర్ణయం కాలేదు. పాలమూరు అధ్యయన వేదిక నడిపిన మహత్తర ఉద్యమంలో ఆ డిండి లిఫ్టు సహజ మరణం పాలైంది.ఉద్యమ జేఏసీ నాలుగు కారణాలతో ఈ డిండి లిఫ్టు అనే మోసాన్ని వ్యతిరేకిస్తున్నది. మొదటిది-- కృష్ణా బేసిన్‌లో తెలంగాణ జిల్లాలకు అవసరమైన నీటిని ఏ జిల్లా అవసరాలకు ఆ జిల్లా నుంచి తీసుకోవాలి. ఇతర జిల్లాల పథకాలు ఆయకట్టును ధ్వంసం చేయకూడదు. రంగారెడ్డి జిల్లా దీనికి మినహా యింపు. నల్లగొండ జిల్లాకు శ్రీశైలం ప్రాజెక్టును మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉంది. రెండవది-- ఏఎంఆర్ ఎత్తిపోతల పథకం చేపట్టిందే మునుగోడు, దేవరకొండ ప్రాంత భూముల కోసం, ఫ్లోరైడ్ బాధితుల కోసం. కానీ ఎస్ఎల్‌బీసీ కాలువ కింది పెద్దలే ఫ్లోరైడ్ బాధితులకు ద్రోహం చేశారు. మూడవది-- ఈ డిండి లిఫ్ట్ పథకం వల్ల కల్వకుర్తి లిఫ్ట్‌తో సాగునీరు అందే భూములు, కాలువలు ధ్వంసం అవుతున్నాయి. కల్వకుర్తి ఆయకట్టుకు నీరు ఇవ్వకుండా 45 టీఎంసీల నీరు తీసుకోవలసిన పథకంలో నాలుగు టీఎంసీల సామర్థ్యమున్న రిజర్వాయర్లు కూడా నిర్మించకుండా, ఇరవై ఏళ్ల కిందటి ప్రాజెక్టులను గాలికి వదిలి, డిండి లిఫ్ట్‌కు తొందర ఎందుకని కేసీఆర్‌ను అడిగాం. ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా రైతులు తమ గ్రామాల ముంపు నివారణ కోసం 310 రోజులుగా దీక్షలు చేస్తుంటే మీకెందుకు పట్టడం లేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, రేవంత్‌రెడ్డిని అడుగుతున్నాం, పోరాడు తున్నాం. ఈ ఉద్యమ ఆకాంక్షను, సారాంశాన్ని హరగోపాల్ రాశారు.

ఎల్‌నినో ప్రభావం -తెలంగాణ-యాసంగిలో పంట వేయవద్దు

సూపర్ ఎల్‌నినో వల్ల తెలంగాణాలోకరువు పరిస్థితులు నెలకొన్నాయి.దాదాపు 30 శాతం వర్షాభావం ఏర్పడింది. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. రిజర్వాయర్లు ఖాళీ అవుతున్నాయి. రాష్ట్రంలో కరువు పరిస్థితి ఛాయాలు పెరుగుత న్నాయి. సాగునీటి, తాగునీటి ఎద్దడి తలెత్తనుంది. ఈ నేపథ్యంలో రైతులు యాసంగిలో పంట వేయ వద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వచ్చే 10 నెలలు ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ప్రభుత్వ కరువు నివారణ చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు.

ఎల్‌నినో ప్రభావంతో వానలు తగ్గడమే కాదు , ఎండాకాలంలో కాయాల్సిన ఎండలు అక్టోబరులో కాశాయి. ఎండ వేడిమి,నీటి కొరత ,విద్యుత్ లోటు, వంటి రకరకాల సమస్యలు ఉత్పన్నమయ్యాయి.అవి ఇంకా పెరిగే అవకాశం ఉంది. మొత్తం మీద ' పరిస్థి తులు చేయిదాటి పోతున్నాయి. గతేడాది ఇదే కాలం నాటికి 462 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ఈసారి 209 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి.

వర్షపాతం 23-30 శాతం తక్కువగా ఉంది. "కృష్ణా బేసిన్‌లో 72 శాతం నీరు తక్కువగా ఉంది. గోదావరి బేసిన్‌లో నీటి నిల్వలు 40 శాతం తక్కువగా ఉన్నా యి. రిజర్వాయర్లలో నీరు వేగంగా తగ్గి పోతు న్నది. దాదాపు 25 వేల గ్రామాలలో తాగునీటిని సమస్య ఏర్పడింది.

తెలంగాణ సాధారణ వర్షపాతం 740.6 మిల్లీమీ టర్లు, గత జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు 988.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కానీ ఈ ఏడాది ఇదే కాలంలో 615.5 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 17-20 జిల్లాల్లో 20శాతం నుంచి 59 శాతం వరకు లోటు వర్షపాతం నమోదైంది. గతేడాది సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 848.77 టీఎంసీల నీరు ఉండగా, ఈ ఏడాది అది 475.57 టీఎంసీల నీరు మాత్రమే ఉంది.

సాగునీరు, తాగునీరు లేకపోవడం, విద్యుత్తు ఉత్పత్తి తగ్గడం- వినియోగం పెరగడం, భూగర్భ జలాలు అడుగుకు వెళ్ళి పోవడం వంటి పరిణామాలు కనిపిస్తు న్నాయి. వర్షాధార పంటలను తక్కువగా వేయాలని ప్రభుత్వం ముందే చెప్పింది. అట్లా చెప్పడం వల్ల 13 లక్షల ఎకరాల్లో వరి పంటను వేయకుండా ఇతర పంటల వైపు రైతులు మళ్లారు. అయినా 56 లక్షల ఎకరాల్లో వరిని వేశారు. ఇప్పుడు 12 లక్షల ఎకరాలకు నీరు ఇబ్బందిగా ఉంది.పొట్ట మీదున్న వరికీ,కోతకు వచ్చిన ఇతర పంటలకు నీరు అందించడం కష్టం అవుతున్నది. కోతకు వచ్చిన పంట ఎండిపోకూడదని, విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నారు. కొందామన్నా విద్యుత్తు దొరకని పరిస్థితి ఉంది.

-విద్యుత్తు సంక్షోభం...

గ్రామీణ ప్రాంతాల్లో బావులు, బోర్లు ఎండిపోవడంతో పాటు విద్యుత్ కోతలు సర్వసాధారణమయ్యాయి. అక్టోబరులో రోజుకు 15 వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండాలి. కానీ... అది 20 వేల మెగా వాట్లకు పెరిగింది.గరిష్టంగా 23వేల మెగావాట్ల డిమాండ్ ఉంది. కొంచెం అటు ఇటూగా విద్యు త్తును సరఫరా చేస్తున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం నమోదవుతోంది. కేంద్ర ప్రభుత్వ సహకరించాలని, రాష్ట్రానికి అదనంగా విద్యుత్తును అందించాలని కోరుతున్నారు.

కాలువలు,చెరువుల నీటి లభ్యత తగ్గడంతో రైతులు బోర్లపై ఆధారపడ్డారు.దీంతో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయాయి రాష్ట్రవ్యాప్తంగా సగటు భూగర్భ జలమట్టం గత ఆగస్టులో 5.78 మీటర్లు ఉండగా, ఇప్పుడు, 26' ఆగస్టు నాటికి 7.88 మీటర్లకు పడిపోయింది.

హైదరాబాద్‌కు వచ్చే సింగూరు, ఎల్లంపల్లి, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్,కృష్ణా నీటిని పొదుపుగా వాడుతున్నారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాల్సి ఉంది. ఇది కేవలం తాగునీటి కోసమే సరిపోతుంది.

కలిసికట్టుగా ఈ విపత్తును ఎదుర్కొన వలసి ఉంది. పశు సంపదను కాపాడుకోవాలని, పశుగ్రాసం, తాగునీటి కోసం చర్యలు తీసుకోవాలి. నీటి కొరత ఉన్నందున మిషన్ భగీరథ నీటిని బీరు, కోకాకోలా, ఇథనాల్, డేటా సెంటర్లు వంటి పరిశ్రమలకు మళ్లించకుండా, కేవలం ప్రజల తాగునీటికి, ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించాలి.రాజకీయ పార్టీల వారు నీటి సమస్యను మాట్లాడి రాద్దాంతం చేయక పోవడం మంచిది. ప్రభుత్వ ప్రయివేటు సంస్థలు, గుడులు, బడులు ,హోటళ్లు,హాస్టల్స్, క్లబ్బు లు, సాఫ్ట్‌వేర్ కాపెనీలు,నీటిని పొదుపుగా వాడాల్సి ఉంది. యుద్ధ ప్రాతిపదికన మురికినీటి రీసైక్లింగ్ ప్లాంటులను నెలకొల్పాలి.ప్రతి పట్టణం-ఊరు,ప్రతి ఇంట, ప్రతి పౌరుడు నీటిని పొదుపుగా వాడి ఈ సమస్య నుండి గట్టెక్కాల్సి ఉంది.

దుర్గం రవీందర్
సీనియర్ జర్నలిస్ట్
o919346454912

ఫ్లెక్సీలు, బ్యానర్ల ప్రకటన రుసుముల రూపంలో రూ.87,000/- వసూలు

-జనగామ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్‌రెడ్డి

(జనగామ అక్టోబర్16 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ మున్సిపాలిటీ పరిధిలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసిన వారి నుంచి నిబంధనల ప్రకారం విధించిన ప్రకటన రుసుముల (అడ్వర్టిస్మెంట్ ఫీ) రూపంలో ఇప్పటివరకు మొత్తం రూ.87,000/-లు వసూలు చేయడం జరిగింది. జనగామ మున్సిపాలిటీ పరిధిలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసే వ్యక్తులు, సంస్థలు సంబంధిత నిబంధనలను పాటిస్తూ, వర్తించే ప్రకటన రుసుములను చెల్లించి, అవసరమైన అనుమ తులు పొందాలని ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు తెలియజేస్తున్నాము. పట్టణంలో క్రమబద్ధమైన ప్రకట నల నిర్వహణ, ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా చూడటం, అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగిం చడం మరియు మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంపొం దించడం లక్ష్యంగా నిబంధనల అమలుపై ప్రత్యేక



దృష్టి సారించాలని వార్డు అధికారులకు తెలియ జేయడం జరిగినది.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల విఫలమైంది

-బిక్కనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్

కామారెడ్డి, అక్టోబర్ 16తెహెల్కా న్యూస్ ,

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిక్కనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కుంచాల శేఖర్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం దోమకొండ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరోగ్యానికి తో పాటు రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు ఉచిత కరెంటు అందించలేకపోతుందని ఫలితంగా రైతులు తమ పంటలను ఎలా కాపాడుకోవాలో అర్థం కాలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశం లోముత్యంపేట్ సింగిల్ విండో మాజీ చైర్మెన్ కోడిప్యాక తిరుపతి గౌడ్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, దోమకొండ మాజీ పట్టణ అధ్యక్షులు బోరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎటు చూసినా కరెంటు కోతలు,ఎండిన పంటలుచేతి కొచ్చిన పంట కరెంటు కోతలతో నీళ్లు పారక ఎండిపోతే పశువులను మేపుతున్న పరిస్థితులు రాష్ట్రంలో రైతులు మరియు ప్రజలు కరెంటు కష్టాలతో అల్లాడిపోతున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందోఎప్పుడు పోతుందోఎవరికి తెలియని పరిస్థితి కరెంటు సరిగ్గా లేక మోటార్లు కాలిపోతు న్నాయి, ట్రాన్స్ఫార్మర్లు పేలిపోతున్నాయి. పొలాల కు నీళ్లు పెట్టుకోవడానికి రైతులు అర్ధరాత్రులు కూడా ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇన్ని



జరుగుతుంటే మన ముఖ్యమంత్రికి ముందస్తు ప్రణాళిక లేదు. సమస్యను ఎలా పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేదు.కరెంటు కోతల న్నింటికీ కారణం ఎల్లీనో అని ప్రకృతి పరిస్థితుల వల్ల ఈ సమస్య వచ్చిందని,ప్రజలను మరియు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలం గాణ రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉండేది. అప్పుడు కెసిఆర్ వ్యవసాయాన్ని పండగ చేశారు. కానీ ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని దండగ చేసే ప్రయత్నం చేస్తున్నారు. మేము టిఆర్ఎస్ పార్టీ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు న్నాము. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి 18 గంటలు సక్రమంగా కరెంట్ సరఫరా చెయ్. చేతకాకపోతే ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేయ్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అని కాకుండా రాక్షస పాలన నడుస్తుం దనడానికి నిదర్శనం ప్రస్తుత పరిస్థి తులు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు జనగామ నరేష్,అరుట్ల అనిల్, వెన్నెల సిద్దరాములు,మాజీ ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, సలీం,కానుగంటి నాగరాజు,మన్నె సాయి రెడ్డి,ముదాం గంగయ్య,బోరెడ్డి నాగరాజు రెడ్డి,చిట్యాల రాజిరెడ్డి,బుర్రి రవి,కూర చంద్రం, మహేందర్ గౌడ్, నీల శ్రీనివాస్,ఐరేణి రాజేందర్, బొమ్మెర గంగాధర్, బీసు సతీష్,మల్లెబోయిన రాజు, రంగోల్ మైసాగౌడ్, ఆశం యష్పాల్, బెంజ రం మధుసూదన్,ఆశబోయిన రమేష్, అంజయ్య, సురేందర్ రెడ్డి,గోపి,చెన్నుగారి నర్సింలు, బొబ్బసాని శంకర్,సాయబుగారి విజయ్ తది తరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల మైదానం లో మార్నింగ్ వాక్-వాకర్స్ సమ స్యలపరిష్కా పరిష్కరిస్తాం

-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి-16-10-2026.



భువనగిరి పట్టణంలోనిజూనియ ర్ కళాశాలమై దానంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భువనగిరి ని యోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మై దానానికి వచ్చిన వాకర్స్‌తో ఆ యన మాట్లాడి,వారు ఎదుర్కొం టున్న సమస్యలను, మైదా నంలో కల్పించాల్సిన సదుపాయాలను అడిగి తెలుసు కున్నారు. వారి విజ్ఞప్తుల మేరకు మైదానం లో ప్రహరీ గోడ నిర్మాణం,ఓపెన్ జిమ్ ఏర్పాటు,విద్యుద్దీపాల సౌ కర్యం,వాకర్స్ ట్రాక్ అభివృద్ధి, మరుగుదొడ్ల నిర్మాణం, వాహనా ల పార్కింగ్ సదుపాయాల కల్ప న వంటి అంశాలను పరిశీలించారు.ప్రతిరోజూ ఉద యం, సాయంత్రం వ్యాయామం,మార్నింగ్ వాక్ కో సం మైదానానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసర మైన మౌలిక వసతులు కల్పిం చాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మైదానాన్ని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైనసదుపా యాలు అందుబాటులోకి తీసు కువచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచిం చారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి అల్పా హారం చేస్తూ,పలు స్థానిక అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్‌పర్సన్ పో తంశెట్టి మంజుల--వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖ ర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయ కులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు,సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

బస్వాపూర్ హై లెవల్ కెనాల్ నుంచి వడపర్తి ఆగ చెరువుకు

కాలువ పనుల ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ భువనగిరి 16-10-2026.



భువనగిరి నియోజకవర్గంలో సాగునీటి సదుపాయాల అభివృ ద్ధిలో భాగంగా బస్వాపూర్ హై లెవల్ కెనాల్ నుంచి వడపర్తి ఆగ చెరువుకు నీటిని అందించే కాలువ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భువన గిరి నియో జకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కాలువ నిర్మాణం పూం ర్తయితే వడపర్తి ఆగ చెరువుకు నీరు చేర డం వల్ల భువనగిరి,బీబీనగర్ రైతులకు సాగునీటిసదుపాయం మెరుగుపడనుంది. తద్వారాఅనే క ఎకరాల వ్యవసా యభూముల కు నీరుఅందడంతో పాటు రైతు లు ఎదుర్కొంటున్న సాగునీటి కష్టాలు తీరనున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ...7.5 కిలోమీట ర్లపొడవు న చేపట్టనున్న కాలువ పనుల ను రెండు నెలల్లో పూర్తి చేస్తామ నితెలిపారు.రైతుల సంక్షే మమే లక్ష్యంగాకాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొంటూ,రైతులకు సాగునీరు అందించే ఈ పనుల ప్రారంభం చూస్తుంటే దసరా పండుగ నాలుగు రోజుల ముందే వచ్చినంత ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోట కూర మానస--సురేష్, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమి నేటి కృష్ణారెడ్డి, భువనగిరి, చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్లు పక్కిర్ కొండల్ రెడ్డి,జీలుగు సతీష్ పవన్,బీబీ నగర్ పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, భువనగిరి, బీబీనగ ర్ పట్టణ,మండల కాంగ్రెస్ అధ్య క్షులు ఎల్లంల జంగయ్య యాద వ్,సురకంటి సత్తిరెడ్డి, కూర వెంక టేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్పం చులు, ఇతర నాయకు లు,ఇరిగేషన్ శాఖ అధి కారులు, రైతులు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతులకు నిరసనగా బిజెపి ఆందోళన

తెహెల్కా న్యూస్ వలిగొండ అక్టోబర్ 16



అప్రీకటిత విద్యుత్తు హోటల్ నిరసిస్తూ బిజెపి కిషన్ ఆధ్వర్యం లో నాయకులు రైతులు ఆందోళ న చేఎ ట్టారు, వలిగొండ,చిట్యాల రహదారిపై నిరసన తెలి పారు. ఈ సందర్భంగా బిజెపి నాయకు లు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నా ణ్యమైన 24 గంటల విద్యుత్తు ను అందించాలని, అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాల ని,వరి పంట పొట్ట దశలో ఉన్న సమయంలో సమయపాలన లే కుండా విద్యుత్ కోతలు విధించ డంతో రైతాంగం తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని విద్యు త్ కోతలను నివారించాలని సం బంధిత కార్యాలయ సిబ్బందికి మెమొరండం అందజేశారు. ఎన్నికలకు ముందు రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తా మని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం 6 గంటల పాటు కూడా నిరంతరం విద్యుత్ సరఫరా చే యలేకపోతుందని ఆరోపించారు వెంటనే విద్యుత్ కోతలను ఎత్తి వేసి రైతులకు నిరంతర విద్యుత్ అందించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుద ర్శన్ బిజెపి నాయకులు బంధా రపు లింగస్వామి,రాచకొండ కృష్ణ,అశోక్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసిం హ, రాములు, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల పెద్దమచ్చగిరి,ఆనందు, పద్మా రెడ్డి,అనిల్,మండల పదా ధికారులురంజిత్ రెడ్డి, నాగరాజు లోడే లింగస్వామి గౌడ్, దయా కర్, వెంకటేశం,యువ మోర్చా మండల అధ్యక్షుడు మైసొల్ల చిన్న మచ్చగిరి,మండల నాయ కులు,బూత్ అధ్యక్షులు జంగ య్య,మురళి,రాజేశ్వర చారి,జ నార్దన్ రెడ్డి,భాస్కర్ గౌడ్ తదిత రులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆత్మవిశ్వాసం, స్వావలంబనకు సమాజం అండగా నిలవాలి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 16 :తెహెల్కా న్యూస్



లూయిస్ బ్రెయిలీ భవన్‌లో ఘనంగా ప్రపంచ తెల్లకర్ర దినోత్సవం, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ప్రపంచ తెల్లకర్ర దినోత్సవం (వరల్డ్ వైట్ కెన్ డే) మరియు భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని గురు వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130వ డివిజన్ పరిధిలోని సూరారంలోని లూయిస్ బ్రెయిలీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ శ్రీ కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దృష్టిలోపం ఉన్నవారికి తెల్లకర్ర కేవలం నడకకు ఉపయోగపడే సాధనం మాత్రమే కాదని, అది వారి ఆత్మవిశ్వాసానికి, స్వతంత్రంగా జీవించే హక్కుకు ప్రతీక అని పేర్కొన్నారు. దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదంగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపు నిచ్చారు. వారి ప్రతిభను గుర్తించి, విద్య, ఉపాధి, సామాజిక అవకాశాల్లో సమాన ప్రాధాన్యత కల్పించడం మనందరి బాధ్యత అని అన్నారు.డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ప్రస్తావిస్తూ కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు.దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ వారికి అవసరమైన సహకారం అందించడం ద్వారా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, స్థానిక సీనియర్ నాయకులు వరాల వినోద్, కోలా శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ, గట్టు అశోక్, రాజ్ కుమార్, జన్ముల ప్రభాకర్, రామ్ బాబు, బైరేష్ గౌడ్, సత్యం గౌడ్, చిన్న వెంకటస్వామి, రాజు, అనీల్, గణేష్, మటన్ మహమూద్, బద్రి, జహీర్, మరియు లూయిస్ బ్రెయిలీ భవన్ ప్రతినిధులు, నిర్వాహకులు, అంజయ్య గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీర రాఘవన్, యాదయ్య యాదవ్, నరేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్ మరియు స్థానిక నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గంలో నడిగూడెం మండలానికి ప్రాధాన్యత!

నడిగూడెం, అక్టోబర్ 16(తెహెల్కా న్యూస్)

ప్రోగ్రెస్సివ్ రికగ్నిస్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గంలో నడిగూడెం మండలశా నుండి నలు గురికి ఆకాశం కలిగింది రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొల్లు నాగేశ్వరరావు , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, బండారు చంద్రారెడ్డి , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాసరావు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలూరి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి అవకాశం దక్కింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆశలు బొమ్మ చేయకుండా సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు

మూటకొండూరు మండల కేంద్రంలో దుర్గా మాతకు ప్రత్యేక పూజలు

-చండీహోమంలో పాల్గొన్న ఎమ్మె ల్యే బీర్లఅయిలయ్య.



తెహెల్కా న్యూస్ భువనగిరి16-10-2026.

యాదాద్రి భువనగిరి జిల్లా మూ టకొండూరు మండల కేంద్రంలోని హను మాన్ ఆలయం వద్ద నెల కొల్పిన దుర్గామాత అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆల య ప్రాంగణంలో భక్తిశ్రద్ధ లతో చండీహోమం నిర్వహించి,అమ్మ వారికి ప్రత్యేక పూజలు సమర్పిం చారు.ఈ చండీహోమం కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యేబీర్ల అయిలయ్య పాల్గొని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణలు,ఆధ్యాత్మిక వాతావరణం మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమంలో అమ్మ వారి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని ప్రార్థించారు.ఎలినినో పోయి సమృద్ధిగా వర్షాలు కురిసి కాలం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయానికి వి చ్చేసిన భక్తులు అమ్మవారిని ద ర్శించుకుని పూజల్లో పాల్గొన్నా రు. భక్తి,ఆధ్యాత్మికత నిండిన ఈ కార్యక్రమం భక్తుల స మక్షంలో ఘనంగా నిర్వ హించబడింది.

జనసేన పార్టీలోకి కూకట్ పల్లి నియోజకవర్గ గాయత్రి నగర్ డివిజన్ నాయకులు చేరిక!



తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 16

హైదరాబాద్ లో జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మరియు జాయినింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి కూకట్పల్లి నియోజకవర్గం గాయత్రి నగర్ డివిజన్ కి చెందిన తుంగం శ్రీనివాసరావు, పొట్నూరు శ్రీనివాసరావు జనసేన పార్టీలో చేరడం జరిగింది. వారిని జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ విధి విధానాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ పార్టీ కండువా కప్పుకున్న నూతన సభ్యులకు నియోజకవర్గం లో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని, జనసేన సైనికులుగా ప్రజా సేవలో అందరూ ఐక్యంగా ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జాయినింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : అక్టోబర్ 16 : తెహెల్కా న్యూస్



మౌలాలి సాయినాథ్‌పురం దసరా శరన్నవ రాత్రుల పర్వదినాన్ని పురస్కరిం చుకుని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కవితక్క అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు మౌలాలి సాయినా థ్‌పు రంలో నిర్వహిస్తున్న అమ్మవారి శరన్నవ రాత్రుల ఉత్సవాలకు మద్దాలి సాయి కుమార్ కవితక్క సాదరంగా ఆహ్వానిం చడం జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల నడుమ శ్రీమతి కల్వకుంట్ల కవితకు వేదాశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

రేణుక ఎల్లమ్మ దేవి అమ్మవారి సన్నిధిలో సరస్వతి దేవి అలంకరణ

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 16



కూకట్ పల్లి మూసాపేట్ లోని శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఫౌండర్ చైర్మన్ సప్పిడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవి అమ్మ వారి సన్నిధిలో సరస్వతి దేవి అలం కరణ సందర్భంగా చిన్న పిల్లలకు విద్యార్థులకు అక్షర బాషా కార క్రమం నిర్వహించడం జరిగినది, ఈ యొక్క కార్యక్ర మంలో చిన్న పిల్లలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాద్ తీసుకొని అమ్మ వారి కృపకు పాత్రులు అయినారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలి-మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ.

తెహెల్కా న్యూస్ భువనగిరి16-10-2026.

భువనగిరి పట్టణంలో కార్మికులు అనేక సంవత్సరాలనుండిమున్సి పల్ పట్టణంలో వీధి వీధినా రోడ్ల ను శుభ్రపరుస్తూ జిల్లా కేంద్రమైన ప్రజలు వార్డులు పెరిగినవి.కార్మి కులు మాత్రం అంతంత మాత్ర మే ఉన్నారు. పనిభారం ఎక్కువై కార్మికులు అనారోగ్యాల పాలవు తూ ఆరోగ్యాలు బాగు లేక పను లు చేయలేకపోతున్నారువారికి సమయానికి వని ము ట్లు చీపిరి కట్టలు,పారలు గొడ్డళ్లు ఇవ్వక పోవడం సేఫ్టీ చేతక బ్లౌజులు, రేణు కోట్లు,బెల్లము,డెటాల్సు, సబ్బులు,నూనెలు ఇవ్వకపోవ డం పాలకులు అధి కారులు కార్మి కులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. పట్ట ణాన్ని శుభ్రం చేయడంలో మొదటి భాగం ఉంటూ అవార్డు లు అధికారులకు పాలకులకు మాత్రమే వస్తున్నది. వీరి సమస్య లు పట్టించుకున్న వారే కరువైనా రు పనులు తప్ప వారి ఆరోగ్యా లు జీతాలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల ముందు రెగ్యులర్ చేస్తా నని హామీ ఇవ్వడం జరిగింది. మూడు సంవత్సరాలు గడుస్తు న్నా పర్మినెంట్ గాని కార్మికులు కోరినట్టుగా 26 వేల జీతం గాని ఇవ్వకపోవడం నిత్యవసర ధర లు ఆకా శాన్ని అంటున్న జీతాలు మాత్రం నేలపైనే ఉన్నాయి. పర్మినెంట్ చేయకుంటే వేతనాలు పెంచకుంటే



పోరాటాలకు సిఐటి యు ఆధ్వర్యంలో వెనుకాడబో మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు వెంకటే ష్,గాయపాక లక్ష్మీనారాయణ, సిరిపంగి రవి.కార్మికులు పాల్గొ న్నారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store

GOLD & SILVER RATES

24 kt	₹	1,47,440	10gms
22 kt	₹	1,35,150	10gms
SILVER	₹	2,17,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

బొమ్మలరామారం తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-మహిళలతో కలి సి బతుకమ్మ ఆడిన బీర్ల అనిత.

తెహెల్కా న్యూస్ భువనగిరి16-10-2026.

బొమ్మలరామారం మండల తహ సిల్దార్ కార్యాల యంలో నిర్వ హించిన బతుకమ్మ వేడుకల్లో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ మహిళా సిబ్బంది,మహిళల స ర్పంచులు, మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహం గా పాల్గొని,వారితో కలిసి బతుక మ్మ ఆడారు.తెలంగాణ సంస్కృ తి,సంప్ర దాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహా లతో జరుపు కున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళ లు సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొనగా,ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన బీర్ల అనిత వారితోఆప్యా యంగా ముచ్చటిస్తూ వేడుకల్లో భాగస్వాములయ్యారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవానికి, ఐక్యతకు, ప్రకృతిఆరా ధనకుప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మన సంస్కృతి,సంప్ర దాయాలను భావితరాలకు అం దించే గొప్ప పండుగ అని ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళలందరూ సంతోషంగా, సాంప్రదాయబద్ధంగా



బతుకమ్మ పండుగను జరుపుకోవడంతో తహసిల్దార్ కార్యాలయంలో పండుగ సందడి నెలకొంది.

అంబర్పేట్ బతుకమ్మ కుంటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

అంబర్పేట్: అక్టోబర్ 16తెహెల్కా న్యూస్

అంబర్పేట్లోని బతుకమ్మ కుంట పార్కులో వాకర్స్ టీం మరియు యోగా టీం ఆవుల శివశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ శారద నగర్ కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడు కలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ సందడి చేశారు. పూల పండుగతో ప్రాంతమంతా పండుగ వాతా వరణం నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఐక్య తకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ



పండుగ విశిష్టతను చాటుతూ మహిళలు ఉత్సా హంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వాకర్స్ టీం సభ్యులు స్థానికులు వెంకటేష్ , మురళి, శివ, లక్ష్మణ్, సూర్య, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ ,విశ్వనా థరెడ్డి హాజరయ్యారు

నిజాంపేట గ్రామంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

-ఆరవ రోజు ప్రత్యేక పూజలు.. చండీ హోమం, అన్నదానం, రథోత్సవం

హైదరాబాద్: తెహెల్కా న్యూస్

నిజాంపేట గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్స వాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం కోలన్ శ్రీనివాస్ రెడ్డి ధర్మకర్తృత్వంలో చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ హోమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం రాధాకృష్ణమూర్తి, లక్ష్మి దంపతుల దాతృ త్వంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం నిర్వహిం చడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. సాయం త్రం అమ్మవారి రథోత్సవాన్ని భక్తజనుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. రథోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు సత్యం స్వామి, శాండిల్య స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు సంప్రదా యబద్ధంగా జరిగాయి.దేవీ నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారి నామస్మరణలు, భక్తి గీతాలతో



ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

చేనేత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ డిమాండ్

తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 16

ఏఐడబ్ల్యుఎఫ్ న్యూస్, హైదరాబాద్; పసుమాములలో కొలువై ఉన్న శ్రీ చౌడేశ్వరి మాత సన్నిధిలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో జరిగిన యజ్ఞం మరియు పూజా కార్యక్రమాల్లో ఫెడరేషన్ ప్రతినిధులంతా పాల్గొన్నారు. అమ్మవారి అనుగ్రహానికి పాత్రులై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. హైకోర్టు సీనియర్ అడ్వకేట్ నీలూరి శోభ మేడంగారు మరియు ఆలయ కమిటీ పెద్దలు ఫెడరేషన్ ప్రతినిధులందరినీ ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కోర్ కమిటీ సమావేశానికి తొగట వీర క్షత్రియ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బలపరి పుల్లయ్య అధ్యక్షత వహించగా, జి ఆదినారాయణ సమన్వయం చేశారు. ఈ సమావేశంలో రైతుల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, అదే స్థాయిలో చేనేత రంగాన్ని ఆదుకోవాలని, కింది ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తీర్మానించారు. ప్రధాన డిమాండ్లు: 1. క్యాష్ క్రెడిట్ రుణాల మాఫీ: చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలి. 2. థ్రిఫ్ట్ పథకం బకాయిలు విడుదల: థ్రిఫ్ట్ పథకం 5 నెలల్లో పూర్తవుతుంది, కానీ ప్రభుత్వం కేవలం 2 నెలల డిపాజిట్ మాత్రమే చేసింది. మిగిలిన బకాయిలను వెంటనే జమ చేయాలి. 3. నేతన్న భరోసా అమలు: నేతన్న భరోసా కేవలం మూడు నెలలు మాత్రమే ఇచ్చారు. 2024 జనవరి నుండి పెండింగ్ లో ఉన్న నేతన్న భరోసాను తక్షణమే చేనేత కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి. 4. నేతన్న బీమా ప్రీమియం: నేతన్న బీమా పథకానికి సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన కిస్తులు (ప్రీమియం) వెంటనే చెల్లించాలి. చనిపోయిన చేనేత కార్మికులకు సంబంధించి ఇప్పటికీ పెండింగ్ లో ఉన్న భీమా సొమ్మును వెంటనే విడుదల చేయాలి. సంస్థాగత నిర్ణయం: ఆల్ ఇండియా



వీవర్స్ ఫెడరేషన్ ను మరింత విస్తృత పరిచేందుకు జిల్లా స్థాయి కమిటీలు మరియు గ్రేటర్ హైదరాబాద్ కమిటీని అక్టోబర్ నెలాఖరుకు పూర్తి చేసి, నవంబర్ నెలలో కమిటీ సభ్యుల ందరితో ప్రమాణ స్వీకారం చేయించాలని నిర్ణయించడం జరిగింది. పై సమస్యలతో పాటు సకల రంగాల్లో చేనేతలకు సమన్యాయం కల్పించాలని, ప్రభుత్వ కార్పొ రేషన్లలో చేనేత సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవులలో ప్రాధా న్యత కల్పించాలని, చేనేతలు అధిక సంఖ్యలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో అన్ని రాజకీయ పార్టీలు చేనేత నాయకులకే టికెట్లు కేటాయిం చాలని డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు: చోళ రాజేశ్వర్ (ఏఐడబ్ల్యుఎఫ్ జాతీయ ప్రధాన కార్య దర్శి), డాక్టర్ బి రాజేశం (అధ్యక్షులు, ఏఐడబ్ల్యుఎఫ్ తెలంగాణ), కర్నాటి మనోహర్ (సీనియర్ చేనేత నేత, రాజకీయ నాయకులు), పాసికంటి లక్ష్మీనరసయ్య (ప్రధాన కార్యదర్శి, చేనేత కార్మిక సంఘం), వనం శాంతి కుమార్ (ప్రధాన కార్యదర్శి, చేనేత కార్మిక సంఘం), రాపోలు జ్ఞానేశ్వర్ (అధ్యక్షులు, హైటెక్ సిటీ పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్), చెరుకు స్వామి నేత (అధ్యక్షులు, ఎల్ బి నగర్ చేనేత కార్మిక సంఘం), నామాల శ్రీనివాస్ నేత (సీనియర్ బిజెపి నాయకులు), నక్క కాశీనాథ్ నేత (రిటైర్డ్ ప్రిన్సిపాల్, కోర్ మెంబర్), పిచ్చుక రామచందర్రావు (రిటైర్డ్ కేంద్ర అధికారి), నీలకంటి సంతోష్ (సంయుక్త కార్యదర్శి, ఏఐడబ్ల్యూఎఫ్ టిజి), బలపరి పుల్లయ్య (అధ్యక్షులు, తొగట వీర క్షత్రియ సంఘం), జి ఆదినా రాయణ (ప్రధాన కార్యదర్శి, తొగట వీర క్షత్రియ రాష్ట్ర సంఘం), అబ్బూరి వెంకటస్వామి (సంగీత కళాకారులు, రాష్ట్ర నాయకులు), బి విజయభాస్కర్ (రాష్ట్ర నాయకులు), పగుడాకుల లక్ష్మణ్ (చేనేత కార్మిక సంఘ రాష్ట్ర నాయ కులు), ముషం నరహరి (చేనేత కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు), యాడికి మల్లికార్జున్ (అధ్యక్షులు, తెలంగాణ నీలి సంఘం), చింతకింది శ్రీహరి రావు (రాష్ట్ర నీలి నాయకులు), అడగల్ చంద్రశేఖర్ (రాష్ట్ర నాయ కులు), రాపోలు జగన్ (ఏఐడబ్ల్యూఎఫ్ అధికార ప్రతినిధి) తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గర్గుల మోహన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

-పార్టీ నాయకుల సమక్షంలో బాధ్యతలు చేపట్టిన గర్గుల మోహన్ రెడ్డి



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 16

కుత్బుల్లాపూర్: భారతీయ జనతా పార్టీ మేడ్చల్--మల్కాజ్గిరి అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా గర్గుల మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో మాజీ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ సమక్షంలో ఆయన అధికా రికంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు గర్గుల మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతుల సమస్యల పరిష్కా రానికి, రైతు సంక్షేమ కార్యక్రమాల విస్తరణకు కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కిసాన్ మోర్చాను మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ కలిసిన నందనం నూతన గ్రామ శాఖ అధ్యక్షులు



తెహెల్కా న్యూస్ భువనగిరి16-10-2026.

భువనగిరి క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని నందనం గ్రామం నూతనం గా ఎన్నుకోబడ్డ గ్రామ శాఖ అ ధ్యక్షులు మట్ట అంజయ్య,కార్య వర్గ సభ్యులు అందరూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారూ.ఎమ్మెల్యే గ్రామ శాఖ అధ్యక్షులకు కార్యవర్గ సభ్యుల కు అభినందనలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీ సీ మట్ట శంకర్ బాబు,మాజీ స ర్పంచ్ నాగిని సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు కొండాపురం గణేష్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండాపు రం చంద్రమౌళి గౌడ సంఘం అధ్యక్షుడు మట్ట బాలరాజ్ మట్ట సైదులు సిద్ధగోని వెంకటేష్,నాగ య్య రచ్చ మహేష్,పోవనపు శంకరయ్య తదితరులు పాల్గొ న్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

తెహెల్కా న్యూస్ వలిగొండఅక్టోబర్ 16.



వలిగొండ మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో, టిఐసంస్థ స్కిడ్ ఆధ్వర్యంలో బతుక మ్మ పండుగ సంబరాలు అత్యం త వైభవంగా నిర్వహించారు. సుమారు100మంది ఈ సంబరా లలో ఉత్సాహంగా పాల్గొని తె లంగాణ సాంస్కృతి వారసత్వా లపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ దుస్తులు ధరించి సందడిగా ఆడి పాడారు. దీంతో ఎస్బిఐ ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో స్కిడ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరాముల నాగరాజు, కో ఆర్డినేటర్ నితిన్,ప్రాజెక్టు మేనేజ ర్ భాను కుమార్,డాక్టర్లు ప్రశాం తి జ్యోతి తేజస్విని,మండలాల హెచ్ఆర్జిలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో కుంకుమార్చన మరియు అక్షరాభ్యాసం



తెహెల్కా న్యూస్ భువనగిరి16-10-2026.



శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలోభాగంగా ఈరోజు 6వ రోజు మీనా నగర్లో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి ని శ్రీ మహా సరస్వతి దేవి రూపం లో అలంక రించి కుంకుమార్చన అక్షరా భ్యాసం కార్యక్ర మం నిర్వహించారు. అక్షరా బ్యాసం కార్యక్రమంలో దా దాపు 50 మంది చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం నిర్వ హించిన కుంకుమార్చన కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో మహిళ లు పాల్గొని అమ్మవారిని పూజిం చారు.వీర శివాజీ యూత్ అధ్య క్షులు సూదగాని రాజు ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమాలలో యూత్ సభ్యులు పచ్చిమట్ల రాజు,కరిపే సురేష్,పోత్నక్ సన్నీ సూదగాని హరీష్,దేశెట్టి సాయి చరణ్,జంగిటి వరుణ్,విజయ్, మణికంఠ తదితరులు పాల్గొ న్నారు.

మొగులమ్మ కాలనీ దుర్గామాత మండపంలో అమ్మవారిని దర్శించుకున్న జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 16

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ కాలనీలో నిర్వహించినటువంటి దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా దుర్గామాతను దర్శించకుండా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష నేత. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారిని కొలిచే ప్రతి ఒక్కరికి అమ్మ అండగా ఉంటుంది అదేవిధంగా మొగులమ్మ కాలనీలో దేవీ నవరాత్రు లో ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచడం ఈ కార్యక్రమంలో భరతనాట్యం కూచిపూడి లాంటి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి దేవి భక్తి చాటుకోవడం మంచి పరిణామం ఈ కార్యక్రమానికి నన్ను విశిష్ట అతిథిగా ఆహ్వానించినా దుర్గాదేవి కమిటీ సభ్యులకు నా ప్రత్యేక అభినందనలు ఈ కార్యక్రమంలో భవాని మాతలతో పాటు మహిళలు యువకులు కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ కనకదుర్గా అమ్మవారిని దర్శించుకున్న - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

ఎల్బీనగర్,అక్టోబర్ 16,తెహెల్కా న్యూస్ మురళీమోహన్ గౌడ్.



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ల్‌బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గా అమ్మవారిని దర్శిం చుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ చైర్మన్ రామచందర్, ఈఓ స్నేహలత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి, అమ్మవారి పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట మహేష్ యాదవ్, మధు సాగర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న -విజయసింహారెడ్డి.

ఎల్బీనగర్, నాగోల్,అక్టోబర్ 16,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నువ్వుల బండలో మహంకాళి యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లోలక్ష్మీ నరసింహ కాలనీ పేస్టు -2 అధ్యక్షుడు విజయ్ సింహారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాం క్షించారు.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం తహసీల్దార్ కార్యాలయానికి చెందిన డిప్యూటీ తహసీల్దార్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (VRO), ఒక ప్రైవేట్ వ్యక్తి ఏసీబీ (ACB)కి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

కీసర మండలం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న అమనగంటి సందీప్ కుమార్ రెడ్డి (AO-1), ఫిర్యాదుదారుని తల్లి మరియు కుటుంబ సభ్యుల పేర్ల మీద ఉన్న వ్యవసాయ ఆస్తులను, రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22-A కింద ఉన్న 'నిషేధిత ఆస్తుల జాబితా' (Prohibited List) నుండి తొలగించే పనిని పూర్తి చేయడానికి రూ. 5,00,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా, ప్రైవేట్ వ్యక్తి అయిన కావలి బాలకృష్ణ (A-2) ద్వారా రూ. 2,50,000 లంచాన్ని స్వీకరించారు. అంతేకాకుండా, AO-1 సూచనల మేరకు, అదే కార్యాలయంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేస్తున్న నన్నూరి విజయ్ కుమార్ రెడ్డి (AO-3), ఫిర్యాదుదారుని నుండి లంచం తీసుకోవాల్సిందిగా A-2ని ప్రోత్సహించారు. దీని ప్రకారం, A-2 ఫిర్యాదుదారుని నుండి రూ. 2,50,000 లంచాన్ని స్వీకరిస్తుండగా, రంగారెడ్డి రేంజ్ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. A-2 వద్ద నుండి లంచం సొమ్ము రూ. 2,50,000ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా, AO-1 మరియు AO-3 తమ విధు లను అక్రమంగా, నిజాయితీ లేకుండా నిర్వహించి, అక్రమ లబ్ధి పొందాలని ప్రయత్నించారు. ప్రస్తుతం, AO-1, A-2, AO-3లను నాంపల్లిలోని ఎస్‌పీఈ కేసుల ప్రత్యేక న్యాయస్థానం (Principal Special Judge) ముందు హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాం డ్‌కు తరలిస్తున్నారు. ఈ కేసుపై విచారణ కొనసా గుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

-సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్ ఫ్రీ నంబర్):

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీటోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదిం చవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), మరియు ఎక్స్ (X/గతంలో ట్విట్టర్ - Telangana ACB) వంటి



సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) అందుబాటులో ఉంటుంది. ఫిర్యా దుదారుని పేరు మరియు ఇతర వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. పి.ఆర్.ఓ. (P.R.O.), అవినీతి నిరోధక శాఖ (Anti-Corruption Bureau), తెలంగాణ, హైదరాబాద్.

డివిజన్ల సమస్యల పైన జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమావేశం

ఎల్బీనగర్,అక్టోబర్ 16,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహాతో ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లో పర్యటించన నేపథ్యంలో అట్టి పనుల నిమిత్తం మరోమారు సమావేశం కావడం జరిగింది. అయ్యప్ప కాలనీ నందు డ్రైనేజ్ పనులు యుద్ధప్రా తిపదికన ప్రారంభం చేయాలని,ఆటోనగర్ డంపింగ్



యార్డ్ చుట్టుపక్కల చెత్తాచెదారం క్లీన్ చేసి,ఫుట్ పాత్ లు నిర్మించి,సీ.సీ.కెమెరాలు మరియు లైట్లు ఏర్పాటు చేసి,రోడ్డు ఇరువైపులా చెట్లు నాటాలని కోరారు. అలాగే బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ నందు నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని, హరిహర పురం కాలని,విజయపురి కాలనీ నందు నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మరియు చంపాపేట్ డివిజన్ పరిధిలోని పవన్ పూరి కాలనీ నందు నూతన కమ్యూనిటీ హాల్ పనులను వెంటనే ప్రారంభం చేయాలని కోరారు.దానికి కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అతి త్వరలోనే పనులు ప్రారంభం చేయడం జరుగుతుంది సుధీర్ రెడ్డి కి తెలిపారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి,కృతజ్ఞతలు తెలిపిన -- నాగోల్ కోనేరు వాకర్స్ గ్రూప్ సభ్యులు

ఎల్బీనగర్,అక్టోబర్ 16,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోల్‌కోనేరు లో గణేష్, మరియు ఎంగిలి పువ్వు బతకమ్మ నిమర్జనాలు నిర్వహించిన అనంతరం కోనేరులో మట్టితో నిండిన బురద మరియు బతుకమ్మ పూలతో కోనేరులో కుళ్ళిపోయిన నీరు, దుర్వాసన వల్ల చుట్టుపక్కల పరిసర కాలనీల ప్రజలు, మరియు రోజు అక్కడ వాకింగ్ నిర్వహించే వాకర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కొని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, కోనేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, దుర్వాసనను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకో వాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. వెంటనే విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి ఫోన్ లో సమస్యను వివరించడంతో వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, కోనేరు లో ఉన్న, చెత్త వ్యర్థాలు, కుళ్ళిపోయిన పువ్వులు, మురికి నీటిని శు భ్రం చేయించడం జరిగింది. అందుకుగాను ఉద యం, సాయంత్రం వాకింగ్ నిర్వహించే,వాకర్స్ ఉదయం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి ఫోన్ చేసి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ. వీలైనంత త్వరగా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, మరియు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయించి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిం చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.వాకర్స్ సంతో షాన్ని వ్యక్తం చేశారు.

క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తిస్తే పూర్తి నయం

-కోదాడ కిట్స్ కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభం
-మూడు రోజులపాటు జరిగే స్క్రీనింగ్ టెస్ట్ లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి.....
-స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం.....
-కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి.....
-జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు.....

కోదాడ, అక్టోబర్ 16(తెహెల్కా న్యూస్)

స్వర్ణ భారతి ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, లయన్స్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్,స్వర్ణ భారతి ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజులపాటు ఈ శిబిరం ఉంటుందని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తిస్తే చికిత్స సులభం అవుతుం దని ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని కోరారు. హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా నైపుణ్యం కలిగిన వైద్యులచె పదివేల రూపాయల విలువ చేసే టెస్టులు కూడా ఇక్కడ ఫ్రీగా చేస్తున్నందున క్యాన్సర్ పట్ల భయం వీడి స్క్రీనింగ్ చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. అలాగే కంటి చూపు సరిగా లేని వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నందున ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదలకు ఉపయోగపడే విధంగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న స్వర భారతి ట్రస్ట్ వారిని ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, స్వర్ణ భారతి చారిటబుల్



ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్, వెంపటి వెంకటరమణ, పైడిమర్రి సత్య బాబు, యధా సుధాకర్, వంగవీటి రంగారావు, స్వామి శ్రీనివాస్, స్వామి పుల్లయ్య, ఇమ్మడి చక్రి, రవీందర్, బొగ్గారపు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 10వ,ఆవిర్భావ దినోత్సవం

కోదాడ ,అక్టోబర్ 16(తెహెల్కా న్యూస్)

కోదాడ పట్టణంలో ఎమ్మెస్ జూనియర్ కాలేజీలో సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తిని నాగేశ్వ రరావు నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం అధ్యక్షతన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 పదో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పది సంవత్సరాల కాలంలో ఆర్టిఐ కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వ అధికారుల మధ్య వారధిగా పనిచేయటం చాలా అభినందనీయం. ప్రజలకు కావలసిన అనేక సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉన్నా రు. అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయ డం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కు ప్రభుత్వ అధికారుల ద్వారా అందించడంలో కీలక మైన పాత్ర పోషించారు. ప్రభుత్వ కార్యాల యాలలో ఆర్టిఐ బోర్డులను ఏర్పాటు చేయించ డంలోనూ, చట్టాలపై అవగాహన కల్పించడంలో ఈ సంఘం ఎంతో ముందంజలో ఉంది. సమాచార హక్కు చట్టం యొక్క విధి విధానాలను గ్రామస్థాయి వరకు తీసుకె ళ్లడంలో కార్యకర్తల కృషి ఎంతో ఉన్నది. గ్రామసా యిలో కూడా సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన సరస్సులు నిర్వహించడం జరిగింది. అనేక సామాజిక సేవా కార్యక్రమాలలోని ఆర్టిఐ సొసైటీ చాలామందిలో ఉన్నది. సమావేశం అనం తరం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 యొక్క కేకు కటింగ్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్



ప్రెసిడెంట్ కాంపాటి సందీప్, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం అంజి గెల్లా పవన్, వీరబాబు అబ్బురామయ్య రిటైర్డ్ టీచర్ వెంకటయ్య జగన్మో హన్ వీరాంజనేయులు మోహన్ లక్ష్మయ్య నూరిద్దీన్ చందు హరీష్ వెంకటేశ్వర్లు రహీం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

మూడు దశాబ్దాల మానవతా సేవకు డాక్టర్ షేక్ చాంద్ పాషాకు ఇంటర్నేషనల్ హెరాల్డ్ మ్యాగజైన్ గౌరవం

-వలస కార్మికుల హక్కులు, మానవ సంక్షేమం, సామాజిక సేవకు అంకితమైన ఆయన ప్రయాణాన్ని అభినందించిన జగిత్యాల కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల, తెలంగాణ తెహెల్కా న్యూస్ :

దాదాపు మూడు దశాబ్దాలుగా కొనసాగిస్తున్న సామాజిక సేవ, మానవతా కార్యక్రమాలకు గుర్తిం పుగా జగిత్యాల జిల్లాకు చెందిన ప్రాజజ చీ=× సెల్ కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషా, ఇంటర్నేషనల్ హెరాల్డ్ మ్యాగజైన్ ఆగస్టు 2026 ప్రత్యేక సంచికలో చోటు సంపాదించారు. ఆయన అసాధారణమైన ప్రయాణం, మానవత్వం పట్ల నిబద్ధత, ముఖ్యంగా విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతీయ వలస కార్మికులకు అండగా నిలిచేందుకు చేసిన ప్రయత్నాలను ఈ మ్యాగజైన్ ప్రత్యేకంగా ప్రస్తావి ంచింది.“ది వాయిస్ ఆఫ్ ది వాయిస్‌లెస్ --- వెన్ సర్వీస్ బికమ్స్ ఎ లైఫ్‌లాంగ్ మిషన్” (గొంతులేని వారి గొంతుక --- సేవ జీవితకాల లక్ష్యంగా మారినప్పుడు) అనే శీర్షికతో ప్రచురించిన ఈ ప్రత్యేక కథనం, భౌగోళిక సరిహద్దులను దాటి ప్రజాసేవకు అంకితమైన ఒక వ్యక్తి జీవిత ప్రయాణాన్ని ఆవిష్కరించింది. ఇబ్బందుల్లో ఉన్న వలస కార్మికులు, వారి కుటుంబాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషి ఈ మానవతా సేవలో ముఖ్యమైన భాగంగా నిలిచింది. ఈ మ్యాగజైన్ గుర్తింపుతో పాటు, ఆయన జీవిత ప్రయాణాన్ని ఆడియో-వీడియో కంటెంట్, తెలుగులో ప్రచురితమైన జీవిత చరిత్ర, త్వరలో విడుదల కానున్న ఆంగ్ల జీవిత చరిత్ర, ఒక షార్ట్ ఫిల్మ్ ద్వారా కూడా ప్రజలకు పరిచయం చేస్తున్నారు.

-దాదాపు 30 ఏళ్ల సామాజిక సేవా ప్రయాణం

దాదాపు 30 సంవత్సరాలుగా డాక్టర్ షేక్ చాంద్ పాషా సామాజిక సంక్షేమం కోసం తన సేవలను అంకితం చేస్తూ, అవసరంలో ఉన్న ప్రజల హక్కులు, గౌరవం కోసం కృషి చేస్తున్నారు. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతీయ కార్మికులకు సహాయం చేయడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం, ఉద్యోగ సంబంధిత వివాదాలు, పత్రాల సమస్యలు, స్వదేశానికి తిరిగి రావడం వంటి అంశాల్లో వారి సమస్యలను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లడం ఆయన సేవల్లో ముఖ్యమైన భాగాలుగా నిలిచాయి.విదేశాల్లో పనిచేస్తున్న భారతీయ మహిళలకు సంబంధించిన సమస్యలపై ఆయన చేసిన ప్రయత్నాలను కూడా ఈ ప్రత్యేక కథనం ప్రస్తావించింది. ముఖ్యంగా, విదేశాల్లో ఇబ్బందుల్లో ఉన్న మహిళా కార్మికులకు తగిన ప్రాతినిధ్యం, సహాయం అవసరమైన సందర్భాల్లో వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన కృషిని వివరించింది. ఆయన సామాజిక సేవ కేవలం వ్యక్తిగత సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా, గౌరవం, న్యాయం, కరుణ, తగిన సహాయం పొందే అవకాశాలకు ప్రాధాన్యతనిస్తుందని ఈ కథనం తెలియజేస్తోంది.వలస కార్మికుల్లో ముందస్తు అవగాహన కల్పించడం కూడా ఆయన సేవల్లో ముఖ్యమైన అంశం. ఉద్యోగ అవకాశాలను ధృవీకరి ంచుకోవడం, వర్క్ వీసాల గురించి తెలుసుకోవడం, అవసరమైన పత్రాలను భద్రపరచుకోవడం, అధి కారిక మార్గాల ద్వారా సహాయం పొందడం వంటి అంశాల ప్రాముఖ్యతను ఈ కథనం గుర్తుచేస్తోంది.

-గల్ఫ్ గాయం: ఆయన ప్రయాణాన్ని విస్తృత ప్రజానీకానికి చేరువ చేస్తూ

తన దీర్ఘకాలిక సేవలు, అనుభవాలను ప్రజలకు తెలియజేసే ప్రయత్నంలో భాగంగా “గల్ఫ్ గాయం” పేరుతో రూపొందించిన ఆడియో-వీడియో పాటలు, ఇతర వీడియోలు యూట్యూబ్‌లో అందుబాటులో ఉన్నాయి.గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికుల అనుభవాలు, వారు ఎదుర్కొనే కష్టాలు, వారి కుటుంబాలు అనుభవించే భావోద్వేగ సంఘర్షణలను ఈ కంటెంట్ ప్రజల ముందుకు తీసుకువస్తోంది. విదేశీ ఉద్యోగాలు, కుటుంబ సభ్యులకు దూరంగా జీవించడం, స్వదేశానికి దూరంగా ఉండే కార్మికులు ఎదుర్కొనే సవాళ్ల వెనుక ఉన్న మానవీయ కోణాన్ని ప్రజలకు తెలియజేస్తోంది.ఈ కార్యక్రమం ద్వారా వలస కార్మికుల అనుభవాలు మరింత విస్తృతమైన ప్రేక్షకులకు చేరుకునే అవకాశం కలుగుతోంది. వలస జీవితంలోని వాస్తవ పరిస్థితులను, దాని వల్ల ఏర్పడే వ్యక్తిగత, సామాజిక సమస్యలను అర్థం చేసుకునేం దుకు ఈ వీడియోలు ఒక వేదికగా నిలుస్తున్నాయి.ఈ విధంగా, గల్ఫ్ గాయం పేరుతో అందుబాటులో ఉన్న వీడియోలు డాక్టర్ షేక్ చాంద్ పాషా దాదాపు మూడు దశాబ్దాల సేవా ప్రయాణాన్ని వివిధ రూపాల్లో ప్రజలకు పరిచయం చేస్తున్నాయి. సామాజిక అవగాహనను ఆడియో-విజువల్ కథనాలతో అనుసంధానిస్తున్నాయి.

-తెలుగులో జీవిత చరిత్ర ఇప్పటికే ప్రచురణ --- త్వరలో ఆంగ్లంలో విడుదల

డాక్టర్ షేక్ చాంద్ పాషా ప్రయాణాన్ని నమోదు చేసే క్రమంలో మరో ముఖ్యమైన మైలురాయిగా “బయోగ్రఫీ ఆఫ్ గల్ఫ్ గాయం” పేరుతో తెలుగు జీవిత చరిత్ర ఇప్పటికే ప్రచురితమైంది.ఈ తెలుగు జీవిత చరిత్ర గల్ఫ్ గాయం ప్రయాణానికి సంబం ధించిన అంశాలు, అనుభవాలు, సేవా కార్యక్రమాలు, మానవతా సమస్యలను పాఠకులకు పరిచయం చేస్తోంది. ఈ పుస్తకం ద్వారా తెలుగు పాఠకులు ఈ కార్యక్రమం వెనుక ఉన్న ప్రయాణాన్ని, దాని ప్రాముఖ్యతను మరింతగా తెలుసుకునే అవకాశం కలుగుతోంది.ఇదే జీవిత చరిత్రకు సంబంధించిన ఆంగ్ల సంచిక త్వరలో విడుదల కానుంది. దీని ద్వారా తెలుగు చదవలేని పాఠకులతో పాటు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత విస్తృతమైన పాఠకులకు ఈ కథనాన్ని చేరువ చేయాలనే లక్ష్యం ఉంది.రాబోయే ఆంగ్ల సంచిక తెలుగు మాట్లాడే సమాజాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా మరియు అంతర్జాతీయంగా మరింత మంది పాఠకు లకు ఈ సేవా ప్రయాణాన్ని పరిచయం చేయనుంది. తెలుగు జీవిత చరిత్ర, త్వరలో విడుదల కానున్న ఆంగ్ల సంచిక కలిసి దాదాపు మూడు దశాబ్దాల సామాజిక సేవ, వలస కార్మికుల సంక్షేమం, మానవతా కార్యక్రమాలకు సంబంధించిన అనుభ వాలను భవిష్యత్ తరాల కోసం భద్రపరిచే ప్రయత్నంగా నిలుస్తున్నాయి.

-మూడు దశాబ్దాల సేవా ప్రయాణాన్ని ప్రతిబింబించే షార్ట్ ఫిల్మ్

ఈ దాదాపు 30 ఏళ్ల సేవా ప్రయాణం, దానికి సంబంధించిన కార్యక్రమాలను పరిచయం చేసేం దుకు ఒక షార్ట్ ఫిల్మ్ కూడా రూపొందిం చబడింది.డాక్టర్ షేక్ చాంద్ పాషా ప్రయాణం, ఆయన ఎదుర్కొన్న సవాళ్లు, సమాజానికి అందించిన సేవలను ప్రజలకు తెలియజేయడానికి ఈ షార్ట్ ఫిల్మ్ మరో వేదికగా నిలుస్తోంది. దృశ్యరూపంలో ఈ ప్రయాణాన్ని చూపించడం ద్వారా, ఆయన సేవల వెనుక ఉన్న మానవీయ కథలు, పరిస్థితులను ప్రేక్షకులు మరింత దగ్గరగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతోంది.షార్ట్ ఫిల్మ్, గల్ఫ్ గాయం ఆడియో-వీడియో కంటెంట్, ఇప్పటికే ప్రచురితమైన తెలుగు జీవిత చరిత్ర, త్వరలో విడుదల కానున్న ఆంగ్ల జీవిత చరిత్ర --- ఇవన్నీ ఈ ప్రయాణాన్ని వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు పరిచయం చేస్తున్నాయి.ఈ ప్రయత్నాలు ఆయన అనుభవాలను భద్రపరచడంతో పాటు, మానవతా సేవ, వలస కార్మికుల సంక్షేమం, సామాజిక బాధ్యతల ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు తెలియజేసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి.

-జగిత్యాల కాంగ్రెస్ నాయకుల అభినందనలు

ఈ మ్యాగజైన్‌లో చోటు సంపాదించడం జగిత్యాల కాంగ్రెస్ నాయకులకు డాక్టర్ షేక్ చాంద్ పాషాను అభినందించే సందర్భంగా మారింది. ఈ గుర్తింపు సందర్భంగా పలువురు ప్రముఖ స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆయనకు శు భాకాంక్షలు తెలియజేసి, ప్రత్యేక సంచిక మ్యాగజైన్‌తో కలిసి ఫొటోలు దిగారు.

-ఆయనను అభినందించిన వారిలో ప్రముఖులు:

- డాక్టర్ సంజయ్ కుమార్ --- జగిత్యాల ఎమ్మెల్యే
- గడంగి నందయ్య --- డీసీసీ అధ్యక్షుడు
- సమిల శ్రీనివాస్ --- జగిత్యాల మున్సిపల్ చైర్మన్
- గిరి నాగభూషణం --- మాజీ మున్సిపల్ చైర్మన్
- తుమ్మల రాజ్‌కుమార్ --- ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్
- బండ శంకర్ --- ఆర్గనైజింగ్ సెక్రటరీ
- నారాయణ రెడ్డి --- అగ్రికల్చర్ చైర్మన్

వారి హాజరు, అభినందనలు ఈ సందర్భానికి మరింత ప్రాధాన్యతను తీసుకువచ్చాయి. సామాజిక సేవ పట్ల డాక్టర్ షేక్ చాంద్ పాషాకు ఉన్న దీర్ఘకాలిక నిబద్ధతను, వలస కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మ్యాగజైన్‌తో కలిసి తీసుకున్న ఫొటోలు ఈ సంద ర్భాన్ని చిరస్మరణీయంగా నిలిపాయి. ఆయన ప్రజాసేవా ప్రయాణాన్ని అనుసరిస్తున్న వారికి కూడా ఇది గర్వకారణమైన సందర్భంగా మారింది.

-మానవత్వమే పునాది --- సేవే లక్ష్యం

ఈ మ్యాగజైన్ ప్రత్యేక కథనంలో ప్రధానంగా ప్రస్తావించిన అంశాల్లో మానవతా దృక్పథాన్ని ఆచరణాత్మక సేవతో అనుసంధానించడం ఒకటి. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వలస కార్మి కుల సమస్యలు వారి స్వదేశంలోని కుటుంబాలపైనా ప్రభావం చూపుతాయి. అలాంటి పరిస్థితుల్లో సరైన సమాచారం, తగిన ప్రాతినిధ్యం, సంబంధిత అధికారుల సహాయం ఎంతో కీలకంగా మారతాయి. డాక్టర్ షేక్ చాంద్ పాషా సేవా ప్రయాణాన్ని ఇదే మానవతా దృక్పథంతో ఈ కథనం పరిచయం చేస్తోంది. కష్టాల్లో ఉన్నవారి సమస్యలను శ్రద్ధగా వినడం, వారి ఆవేదనను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లడం, తగిన సహాయం అందే వరకు నిరం తరం ప్రయత్నించడం వంటి అంశాలకు ప్రాధాన్యత నిస్తోంది.గల్ఫ్ గాయం ఆడియో-వీడియో కంటెంట్, తెలుగు జీవిత చరిత్ర, త్వరలో విడుదల కానున్న ఆంగ్ల సంచిక, షార్ట్ ఫిల్మ్ --- ఇవన్నీ వలస కార్మికుల అనుభవాలను ప్రజలకు తెలియజేయ డానికి, వారి సమస్యలపై అవగాహన పెంచడానికి ఉపయోగపడుతున్నాయి.విదేశాలకు వెళ్లే ముందు సరైన అవగాహన కలిగి ఉండటం, అవసరమైన పత్రాలను సక్రమంగా నిర్వహించడం, అధికారిక సహాయ వ్యవస్థల గురించి తెలుసుకోవడం ఎంత ముఖ్యమో ఆయన ప్రయాణం మరోసారి గుర్తుచేస్తోంది.

-జగిత్యాలకు గర్వకారణమైన సందర్భం

ఇంటర్నేషనల్ హెరాల్డ్ మ్యాగజైన్ ఆగస్టు 2026 ప్రత్యేక సంచికలో డాక్టర్ షేక్ చాంద్ పాషాకు చోటు లభించడం ఆయన సామాజిక సేవా ప్రయాణానికి లభించిన ముఖ్యమైన గుర్తింపుగా నిలుస్తోంది. జగిత్యాల జిల్లాకు చెందిన ఒక వ్యక్తి తన సేవల ద్వారా జిల్లా సరిహద్దులను దాటి, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న మానవతా సమస్యలపై దృష్టి సారిం చడం ఈ ప్రత్యేక కథనం ద్వారా వెలుగులోకి వచ్చింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు వ్యక్తం చేసిన అభినందనలు కూడా ఈ సందర్భానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చాయి.తెలుగు జీవిత చరిత్ర, త్వరలో విడుదల కానున్న ఆంగ్ల సంచిక, గల్ఫ్ గాయం యూట్యూబ్ వీడియోలు, షార్ట్ ఫిల్మ్ --- ఇవన్నీ ఆయన సేవా ప్రయాణాన్ని వివిధ రూపాల్లో నమోదు చేసి ప్రజలకు చేరువ చేస్తున్నాయి.ఆయన కథ మరింత విస్తృతమైన పాఠకులు, ప్రేక్షకులకు చేరుతున్న నేపథ్యంలో, ఈ ప్రయాణం అందించే ప్రధాన సందేశం ఒక్కటే: నిజమైన సామాజిక సేవ అనేది కరుణ, పట్టుదల, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలనే సంకల్పంతో నిర్మితమవుతుంది. డాక్టర్ షేక్ చాంద్ పాషాపై ప్రత్యేక కథనాన్ని ప్రచు రించడం ద్వారా ఇంటర్నేషనల్ హెరాల్డ్ మ్యాగజైన్, దాదాపు మూడు దశాబ్దాలుగా సామాజిక సేవ, వలస కార్మికుల సంక్షేమం, గొంతులేని వారి గొంతుకగా నిలిచే లక్ష్యంతో సాగుతున్న ఆయన ప్రయాణాన్ని విస్తృత ప్రజానీకం దృష్టికి తీసుకువచ్చింది.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
-310 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ లు పంపిణీ
-ప్రతి ఇంటికి చట్టబద్ధమైన హక్కులు
-ఆదర్శ్‌నగర్ కాలనీ అభివృద్ధికి రూ.2 కోట్లు..
-నగరంలో రూ.603 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ
-ఎన్నికల కోసం కాకుండా భవిష్యత్తు కోసం పనిచేద్దాం
-అలాంటి నాయకులు చరిత్రలో నిలిచిపోతారు

అక్టోబర్16 మహబూబ్ నగర్ తెహెల్కా న్యూస్ :

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్‌నగర్ పట్టణంలోని క్రిస్టియన్‌పల్లి, ఆదర్శ్‌నగర్ ప్రాంతాలకు చెందిన 310 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు , శుక్రవారం అన్నపూర్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 523 సర్వే నంబర్ పరిధిలో అనేక చిక్కుముడులు ఉన్నప్పటికీ, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించి 310 కుటుంబాలకు ఇళ్లపై చట్టబద్ధమైన హక్కులు కల్పించడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించినప్పటికీ, సరైన గుర్తింపు పత్రాలు, చట్టబద్ధమైన ధ్రువపత్రాలు లేకపోవడంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు. ఇళ్లను వారసులకు బదిలీ చేసే విషయంలోనూ సమస్యలు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు చిక్కుముడులు రాకుండా అన్ని అంశాలను పరిశీలించి, చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసిన తర్వాతే పట్టాలు పంపిణీ చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ పట్టాలు కేవలం కాగితాలు కావని, కుటుంబాలకు భద్రత కల్పించే చట్టబద్ధమైన హక్కులని అన్నారు. రాబోయే తరాలు కూడా తమ ఇంటిపై గర్వంగా హక్కు ప్రకటించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజాప్రతినిధులకు ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రోత్సాహం అందిస్తోందని పేర్కొన్నారు. ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే నాయకత్వానికి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు పనిచేసే నాయకత్వానికి ఎంతో తేడా ఉంటుందని, .మహబూబ్‌నగర్ నగరంలో గతంలో జరిగిన అక్రమాలు, ఆక్రమణలు, బెదిరింపులు, అక్రమ కేసులకు సంబంధించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారాలు చూపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరికానికి కులం, మతం ఉండవని, అన్ని వర్గాల పేదలకు సమానంగా న్యాయం చేయడమే నిజమైన ప్రజాసేవ అని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ నగరాన్ని ఒక కుటుంబంగా భావించి, ప్రజలందరి అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. 523 సర్వే నంబర్ పరిధిలోని కాలనీని మహబూబ్‌నగర్‌లోనే ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇళ్ల పట్టాల పంపిణీతోనే తమ బాధ్యత పూర్తికాదని, కాలనీలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని అన్నారు. కాలనీ అభివృద్ధి కోసం త్వరలో రూ.2 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల వంటి సదుపాయాలు అందుబాటులో లేని పక్షంలో వాటిని కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తో చర్చిస్తున్నట్లు వెల్లడించారు. నగర ప్రజలు మురుగునీటి సమస్యలతో అనారోగ్యానికి గురికాకుండా రూ.603 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమలైతే నగరంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మహబూ బ్‌నగర్‌ను సుందరమైన, ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక విద్య, ఉపాధి, సాగునీరు ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయని గుర్తు చేసిన ఆయన , పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించి, వారు ఉన్నత స్థానాలకు చేరుకునేలా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లల భవిష్యత్తును మెరుగుపరిచేందుకు అవసరమైన నిధులు ఖర్చు చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఆర్‌అండ్‌బీ అతిథిగృహం సమీపంలో ప్రతిపాదించిన కూరగాయలు, మాంసాహార మార్కెట్‌ను మరో అనువైన ప్రాంతానికి తరలించి, ఆ స్థలంలో ఫూలే--అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. వేలాది మంది విద్యార్థులకు ఉపయోగపడేలా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచే గ్రంథాలయాన్ని నిర్మించాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. మహబూబ్‌నగర్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ.70 కోట్లు మంజూరు చేయించామని, మొదటి దశలో రూ.20 కోట్లతో పనులు ప్రారంభించామని చెప్పారు. ఎంవీఎస్ జూని యర్ కళాశాల పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని, సుమారు 2,000 మంది విద్యార్థులు నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకునేలా ఆ విద్యాసంస్థను తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. గర్ల్స్ జూనియర్ కళాశాల కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నడిగడ్డలోని ఒకేషనల్ కళాశాల అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించి ఆధునిక సదుపాయాలు కల్పించామని, పక్కనే ఉన్న జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి మరో రూ.2 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఐటీఐల్లో ఆధునిక సాంకేతిక విద్య అందించేందుకు రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 10 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో రెండింటిని మహబూబ్‌నగర్‌కు తీసుకొచ్చామని సుమారు రూ.68 కోట్లతో ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేసి, టాటా గ్రూప్ సహకారంతో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో సుమారు 95 శాతం మందికి ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు విద్య, జ్ఞానం అత్యంత ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు.



-కలెక్టర్ ఖుష్బూ మాట్లాడుతూ

అనంతరం కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ క్రిస్టియన్‌పల్లిలో గత తొమ్మిది, పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యను పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందించడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. తెలంగాణ ప్రభుత్వం హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల వథకంతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించి అర్హులకు న్యాయం చేయాలని నిర్ణయించిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా క్రిస్టియన్‌పల్లిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించి, లబ్ధిదారులకు వారి ఇళ్లపై హక్కులు కల్పించగలి గామని పేర్కొన్నారు. లబ్ధిదారులకు అందజేసిన పట్టాలు వారి హక్కులకు నిదర్శనమని, ఇళ్లకు సంబంధించిన సమస్యలు పరిష్కారమై హక్కులు లభించడం ఆనందదాయకమని అన్నారు. లబ్ధిదారుల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం జిల్లా యంత్రా ంగానికి సంతృప్తినిస్తోందని తెలిపారు. కుటుంబ సభ్యులందరూ ఈ ఆనందంతో బతుకమ్మ, దసరా పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రిస్టియన్‌పల్లిలో ఇంకా ఏవైనా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంటే జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరి ంచిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సిజే బెనహర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, 10వ డివిజన్ కార్పొరేటర్ రమేష్, తో పాటు ఇతర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చూపు తిప్పుకోనివ్వని అందంతో సాయి పల్లవి 'రామాయణ' ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణ

దేశవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'రామాయణ'. ఈ భారీ బడ్జెట్ సినిమా అంతర్జాతీయ ట్రైలర్ విడుదల కార్యక్రమం నిన్న బెంగళూరులో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో సీత పాత్రధారి సాయి పల్లవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన పాత్రకు తగ్గట్టుగా, సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తూ ఆమె ధరించిన గులాబీ రంగు పట్టుచీర అందరి దృష్టినీ ఆకర్షించింది.నితీశ్ తివారీ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా తొలి భాగాన్ని దీపావళి కానుకగా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు చిత్రబృందం మొత్తం హాజరైంది. రాముడి పాత్రలో నటిస్తున్న రణ్‌బీర్ కపూర్, రావణుడిగా యశ్, ఇంకా రవి దూబే, రకుల్ ప్రీత్ సింగ్, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయి పల్లవి ప్రత్యేకంగా డిజైన్ చేయించిన గులాబీ రంగు సిల్క్ శారీలో కనిపించారు. చీరపై వెండి జర్దోసీ వర్క్, వెండి బ్రోకేడ్‌తో వృత్తాకార మోటిఫ్‌లు, బోర్డర్ వెంబడి కట్‌వర్క్ డిజైన్ అద్భుతంగా ఉన్నాయి. దానికి సరిపోయేలా మోచేతుల వరకు చేతులున్న బ్లౌజ్‌ను ధరించారు. నగలు కూడా హుందాగా, తక్కువగా ఎంచుకున్నారు. స్టడెడ్ చెవిపోగులు, ఉంగరాలు, చేతికి కొన్ని గాజులతో చాలా అందంగా కనిపించారు. సహజంగా కనిపించేలా, తక్కువ మేకప్‌తో ఆమె మరింత అందంగా కనిపించారు.వేదికపై సాయి పల్లవి కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.



నిరసనలపై వివాదాస్పద వ్యాఖ్యలు
విమర్శల తర్వాత క్లారిటీ ఇచ్చిన బ్రహ్మాజీ

ప్రముఖ నటుడు బ్రహ్మాజీ సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను ఉద్దేశించి "నిరసన ఇప్పుడు ఒక కొత్త వృత్తి" అంటూ ఆయన చేసిన పోస్ట్‌పై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మాజీ స్పందించి, తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు.ఇటీవల నీట్ పరీక్ష, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా వంటి అంశాలపై విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలను కించపరిచేలా బ్రహ్మాజీ వ్యాఖ్యలు ఉన్నాయని పలువురు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయనపై తీవ్రస్థాయిలో ట్రోలింగ్ జరిగింది.ఈ విమర్శలపై బ్రహ్మాజీ మరో పోస్ట్ ద్వారా స్పందించారు. అన్ని నిరసనలు నిజమైనవి కావని, కొన్నింటి వెనుక స్వార్థ శక్తులు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. "ప్రతి నిరసన ప్రామాణికమైనది కాదు. కొన్ని నిజమైన వ్యథల నుంచి పుట్టుకొస్తాయి. మరికొన్ని తెరవెనుక ఉన్న స్వార్థపరులైన శక్తుల చేత నిధులు సమకూర్చబడి, నిర్వహించబడి, నిర్దేశించబడుతుంటాయి.



'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్' (నెట్ ఫ్లిక్స్) సిరీస్ రివ్యూ!

కథానాయకుడిగా హర్ష చెముడు అడపాదడపా సినిమాలు చేస్తూ వెళుతున్నాడు. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన వినోదభరితమైన కథలను .. పాత్రలను ఎంచుకుంటున్నాడు. అలాంటి హర్ష నుంచి 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్' అనే సిరీస్ వచ్చింది. 6 ఎపిసోడ్స్ తో రూపొందిన ఈ సిరీస్ కి, బాబు డేగల దర్శకత్వం వహించాడు. ఈ నెల 9వ తేదీ నుంచి ఈ సిరీస్ 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది.'మాచర్ల' పరిధిలోని 'రెంట చింతల' అనే విలేజ్ అది. అక్కడ శ్రీనివాసరావు ఫ్యామిలీ నివసిస్తూ ఉంటుంది. ఆయన ఐదు ఎకరాల భూమిని .. రెండు రైసు మిల్లులను చూసుకుంటూ ఉంటాడు. ఆయన ఒక్కగానొక్క కొడుకే 'తేజ' (హర్ష చెముడు). నల్లగా .. లావుగా ఉండే తేజకి, పెళ్లీడు కూడా దాటిపోతూ ఉంటుంది. దాంతో తమ కొడుక్కి పెళ్లి కాకుండా పోతుందేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతుంటారు. హైదరాబాద్ వెళ్లి ఏదైనా సాఫ్ట్ వేర్ సంస్థలో జాబ్ సంపాదిస్తే, అమ్మాయిలు వెతుక్కుంటూ వస్తారని తేజకి స్నేహితుడు రమేశ్ సలహా ఇస్తాడు. పెళ్లి కావాలంటే ముందుగా మంచి జాబ్ కావాలనే తేజ ఆలోచనను తండ్రి సమర్థిస్తాడు. దగ్గరుండీ మరీ హైదరాబాద్ పంపిస్తాడు. హైదరాబాద్ లో ఫ్రెండ్ రూములో ఉంటూ మొత్తానికి ఒక సాఫ్ట్ వేర్ సంస్థలో తేజ జాబ్ సంపాదిస్తాడు. అక్కడే 'మధు' (ఐశ్వర్య) పనిచేస్తూ ఉంటుంది. అక్కడే అతనికి 'నాయుడు' .. గోపీ .. అనూష .. సునీత పరిచయమవుతారు. నాయుడు అక్కడ పనిమనిషిగా ఉన్న 'సునీత'ను ఇష్టపడతాడు. ఇక గోపీ .. అనూష తరచూ గొడవపడుతూ ఉంటారు. తేజ దగ్గర సబ్జెక్ట్ లేదనే అసహనాన్ని చూపిస్తూ ఉంటుంది మధు. ఈ నేపథ్యంలోనే అనుకోకుండా తేజకి .. మధుకి పెళ్లి చూపులు జరుగుతాయి. మధుకి అభ్యంతరం లేకపోతే, ఒకరినొకరు అర్థం చేసుకోవడం కోసం హైదరాబాద్ లో ఒకే ఇంట్లో ఉండేలా చేస్తానని తేజ తండ్రి శ్రీనివాసరావు చెబుతాడు. తనతో పెళ్లికి .. అంతవరకూ తనతో కలిసి ఉండటానికి మధు ఎలాంటి పరిస్థితులలోను ఒప్పుకోదని తేజ భావిస్తాడు. కానీ విదేశాలకు వెళ్లాలనే ఉద్దేశంతో ఉన్న మధు, 'వీసా' వచ్చేవరకూ 'తేజ' ఫ్లాట్ లో ఉండటం బెటర్ అనుకుంటుంది. ఇద్దరూ ఒకే కప్పు క్రిందికి చేరతారు.



ఆ రెండేళ్లూ నరకం చూశా.. ప్రతిరోజూ బతకడమే ఓ యుద్ధంలా ఉండేది

అనుపమ పరమేశ్వరన్



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన గతానికి సంబంధించి కొన్ని సంచలన విషయాలను బయటపెట్టారు. గతంలో ఒక వ్యక్తితో ఉన్న రెండేళ్ల రిలేషన్‌షిప్‌లో తాను తీవ్రమైన మానసిక వేధింపునకు గురయ్యానని తెలిపారు. తన తాజా చిత్రం 'క్రేజీ కళ్యాణం' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలలో ఈ విషయాలను వెల్లడించారు. ఆ అనుభవం తనను మానసికంగా కుంగదీసిందని, వృత్తిపరంగా ఎంతో నష్టపరిచిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఆ చేదు అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ.. "అద్దంలో చూసుకుంటే మీరు మీకు కనిపించరు. ఆ సమయంలో నన్ను నేను గుర్తుపట్టలేకపోయాను. ప్రతిరోజూ బతకడమే ఓ యుద్ధంలా ఉండేది. మరుసటి రోజు ఏం జరుగుతుందోనన్న భయంతో గడిపాను" అని అనుపమ వివరించారు. ఆ సమయంలో నటనను కూడా వదిలేయాలనే ఆలోచన వచ్చిందని, కానీ కష్టంగానైనా షూటింగ్‌లకు హాజరయ్యానని చెప్పారు. ఆ పరిస్థితుల ప్రభావంతో ఆ రెండేళ్లలో తాను నటించిన చిత్రాలలో సరిగ్గా నటించలేకపోయానని, ఇంకా మెరుగ్గా చేయాల్సిందిగా భావిస్తున్నానని అన్నారు. ఈ వేధింపుల వల్ల తాను పానిక్ ఎటాక్స్, బరువు తగ్గడం, కంటి సమస్యలు వంటి శారీరక ఇబ్బందులు కూడా ఎదుర్కొన్నట్లు అనుపమ తెలిపారు. మొదట ప్రేమగా ఉంటూ, తర్వాత కఠినంగా ప్రవర్తించి, మళ్లీ క్షమించమని అడగడం వంటివి ఎదుర్కొన్నానని పేర్కొన్నారు. అయితే, ఆ వ్యక్తి ఎవరనేది మాత్రం ఆమె వెల్లడించలేదు. ప్రస్తుతం తాను ఆ గతం నుంచి కోలుకుంటూ కెరీర్‌పై దృష్టి పెట్టినట్లు అనుపమ స్పష్టం చేశారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com